శ్రీమతి జమునగారికి,

మీరు అసోసియేషన్ అనుమతి పొందకుండా అటు ప్రభుత్వమూ యిటు ప్రజలూ కోరుతున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి పూనుకున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే మీరు అసోసియేషన్ను ఏ విధంగానూ మీ కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ చెయ్యడంలేదు గదా? మా అనుమానాన్నీ కొందరి అపోహనూ నివృత్తి చేస్తారని ఆశిస్తున్నాను.

అధ్యక్షులు

తెలుగు సినీ ఆర్టిస్ట్సు అసోసియేషన్

*　*　*

తెలుగు సినీ ఆర్టిస్ట్సు అసోసియేషన్ అధ్యక్షులకు—

మీ ప్రశ్న నాకు అర్థమైంది. అసోసియేషన్‌ను నేను ఎందునా యిన్వాల్వ్ చెయ్యడంలేదు. గమనించగలరు.

ఇట్లు జమున

*　*　*

శ్రీమతి జమున గారికి,

అసోసియేషన్‌కు సంబంధం లేకుండా మీరు అసోసియేషన్ సభ్యులై వుండి వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడం న్యాయం కాదు. ఇందు మీద మీ సంజాయిషీ తెలుపగలరు.

అధ్యక్షులు

తెలుగు సినీ ఆర్టిస్ట్సు అసోసియేషన్

*　*　*

భరాటాలం

(2వ పేజీ తరువాయి)

కనుకనే జమున కుమిలిపోయి వుంటుంది సంఘాన్నీ దాని ధోరణినీ చూసి!

ఏది ఏమైనా అక్కినేనీ రామారావూ సభ్యులుగా సంఘంలోకి రానంతవరకూ పలువురు జముననే హర్షిస్తారిప్పుడు! సంఘానికి వ్యరేకంగా సంఘం కోరిన క్షమాపణ చెప్పకుండా తప్పించుకోగలిగిన ఆనాటి వాణిశ్రీని ఏం చెయ్యగలిగారట సంఘ సభ్యులు అంత రగడపడి కూడా? అలాగే నేడు జమున కూడా!

ఆర్టిస్టుల సంఘంలో లుకలుకలు వుండచ్చు. నిబంధనలూ నిర్ణయాలూ వుండచ్చు. చర్యలూ ప్రతి చర్యలూ జరగవచ్చు. వీటిమీద ఎవరి జడ్జిమెంట్సు వాళ్ళు చెబుతారు? రాగాపోగా కంపవుతున్నది సంఘమే గదా!! అది అర్థం కావడం లేదు సంఘానికి?

ఒక సలహా! సౌతిండియన్ ఆర్టిస్ట్సు అసోసియేషన్ ఒకటి వుండగా తెలుగు ఆర్టిస్ట్సు అసోసియేషన్ ఒకటి అవసరం అయింది! అలాగే "తెలుగు ఆడతారల సంఘం" "తెలుగు మగతారల సంఘం" అంటూ రెండుగా విడిపోతే యీ కలతలకూ రాజీనామాలకూ అవకాశాలుండవు! ఏమంటారు సంఘసభ్యులైన మగవాళ్ళూ ఆడవాళ్ళూ!....

శుభం!!



శారద యిచ్చిన యీ అవకాశం తొలి అవకాశమే అయితే కృష్ణ అవతల కొంపలంటుకు పోతున్నాసరే బండెక్కి వుండేవాడు కాడు. కొంత కథ జరిగిపోయాక మరికొంత కావాలనుకున్న మోజు గాఢంగా వున్నప్పుడే యీ దృశ్యానికి అవకాశం వుంటుంది. కృష్ణ యిప్పుడాబండిదిగి యీ బండిలో పోతాడా, యీ బండి నింతటితో ఒదిలేసి ఆ బండిలోనే పోతాడా అన్నది "ఇంద్ర ధనుస్సు"లో తెలుస్తుంది!

సిసింద్రీలు

(ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు కేవలం కల్పన. జమున దగ్గరవున్న పైల్లోని కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాల్ని చదివాక, అక్కడక్కడ నవ్వాగక, ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు ఏ తీరులో సాగాయన్నది చెప్పడానికీ మా పాఠకుల్ని కూడా కాస్త నవ్వించడానికీ యీ శీర్షికను వినియోగించుకున్నాం. తెలుగు ఫిలిం ఆర్టిస్ట్సు అసోసియేషన్ సభ్యులూ కార్యకర్తలూ జమున సమకూర్చుకున్న ఆడ పటాలమూ కూడా కేవలం నవ్వుకుందుకు మాత్రమే యీ పేజీలు చదువుతారని ఆశిస్తున్నాము. ఎవర్నీ నొప్పించడం మా అభిమతం కాదు.

—ఎడిటర్)

తె. సి. ఆ. అసోసియేషన్ అధ్యక్షులకు,

అసోసియేషన్‌లో నా సభ్యత్వానికీ నా ఉపాధ్యక్ష పదవికీ ప్రస్తుతం నేను నిర్వహించడానికి ఒప్పుకున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకూ ఏ విధమైన సంబంధమూలేదు. అసోసియేషన్‌కు చెందివున్నంత మాత్రాన నేను ప్రజలకు చెందిన ఏ సత్కార్యాలలోనూ పాల్గొనరాదనడం సముచితంకాదు. గమనించగలరు.

ఇట్లు జమున

*　*　*

శ్రీమతి జమున గారికి,

మీరు నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో మీరు అసోసియేషన్ పేరు ఇన్వాల్వ్ చేశారా లేదా అని మొదట మీకు ఒక ఉత్తరం రాశాము. దానికి యిదమిద్ధంగా మీనుంచి జవాబురాలేదు. స్పష్టంగా జవాబివ్వగలరు.

అధ్యక్షులు

తె. సి. ఆ. అసోసియేషన్

*　*　*

తె. సి. ఆ. అసోసియేషన్ అధ్యక్షులకు,

మీ ఉత్తరం చేరింది. నా వ్యక్తిగత కార్యక్రమాలలో మన అసోషియేషన్ పేరు ఇన్వాల్వ్ చేస్తున్నారా లేదా అని అడిగారు మీరు లోగడ. లేదు అని నేను వ్రాశాను. ఇప్పుడు మళ్ళీ అదే ప్రశ్న అడుగుతున్నారు మీరు! అంటే ఇన్వాల్వ్ చెయ్యాలని మీ ఉద్దేశమా చెయ్యకూడదని మీ ఉద్దేశమా? తెలుపగలరు.

ఇట్లు జమున

*　*　*

శ్రీమతి జమున గారికి,

మీరు ఏ రూపంగా ఏకార్య క్రమాలు నిర్వహించినా మీరు అసోసియేషన్‌కు చెంది వున్నంతవరకూ అవన్నీ అసోసియేషన్‌కు చెందినట్లుగానే మేము భావిస్తున్నాము. కాగా అసోసియేషన్‌ను ఇన్వాల్వ్ చెయ్యకుండా మీరు ఏదీచెయ్యలేరు. మీరు కాదన్నా ఇన్వాల్వ్ చేసినట్టే లెక్క. ఖచ్చితంగా జవాబివ్వగలరు.

అధ్యక్షులు

తె. సి. ఆ. అసోసియేషన్

*　*　*

తె. సి. ఆ. అసోసియేషన్ అధ్యక్షులకు,

మీ లేటెస్టు ఉత్తరం మరింత ఆశ్చర్యం కలిగించింది. నేను ఏది చేసినా అసోసియేషన్‌ను ఇవ్వాల్వ్ చేసినట్టే అవుతుంది అన్నారు. దాని అర్థం ఇన్వాల్వ్ చెయ్యాలన్నది మీ కోరికగా భావిస్తున్నాను. కాని నేను చేసేది ఏదైనా వ్యక్తిగతంగా నాకున్న పలుకుబడితో చేస్తున్నాను. అసోసియేషన్‌కున్న పలుకుబడితో నాకు సంబంధంలేదు. కాగా మీరు కోరినట్లు—లేక సూచించినట్లు నాకార్యక్రమాలవల్ల నాకు వచ్చే పేరుప్రఖ్యాతుల్ని అసోసియేషన్‌కు అంటగట్టలేను. గమనించగలరు.

ఇట్లు జమున

*　*　*

శ్రీమతి జమునగారికి.

మీరు ఏది చేసినా ఆ పేరు ప్రఖ్యాతులు అసోసియేషన్‌కు మాత్రమే చెందుతాయి. అది మీరు ఒప్పుకోక పోవడం సమంజసం కాదు. మీ కార్యక్రమాలవల్ల మీ కొచ్చే పేరు ప్రఖ్యాతుల్లో అసోసియేషన్‌కు భాగం లేదనే పరిస్థితుల్లో మీరు అసోసియేషన్‌లో వుండడం తగదు మీ సమాధానం అర్జంటుగా అవసరం.

అధ్యక్షులు

తె. సి. ఆ. అసోసియేషన్

*　*　*

(తరువాయి 4వ పేజీలో)



అంతవరకూ వచ్చాక యింకేంచేస్తావో అన్న కంగారెందుకు! కాని అది సహజం ఆడపిల్లల్లో. ముఖ్యంగా రుచిమరగని కన్నె పిల్లల్లో ఈ స్థితి దాటి ఆ పైస్థితిలో పడ్డతర్వాత యింక ఏ ఆలోచనా అనుమానమూ వుండవు. పట్టాలమీద బండిలా శృంగారం జొంపని సాగిపోతుండేతప్ప! "ఇంద్రధనుస్సు" లో తడిసినశారద తడుపుతున్న కృష్ణ!

సినింద్రీలు

(3వ పేజీ తరువాయి)

తె.సి.అ. అసోసియేషన్ అధ్యక్షులకు,

నా వ్యక్తిగతంగా నేను నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ కార్య కలాపాలకు చెందిన పేరు ప్రఖ్యాతుల్ని అసోసియేషన్‌కు అంట గట్టబోనని యిది వరకే మనవి చేశాను. మీరు మొదట రాసిన ఉత్తరాల్లో అసోసియేషన్ను ఇన్వాల్వ్ చెయ్యొద్దని హెచ్చరించారు అనుకున్నాను. కాని తర్వాత ఉత్తరాల్లో ఇన్వాల్వ్ చేసి తీరాలంటున్నారు. కొత్త బాధగానేవున్నా నవ్వువస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ నావ్యక్తిగత సంక్షేమ కార్య కలాపాలవల్ల నాకు వచ్చే కీర్తి కాంతుల్ని అసోషియేషన్‌కు అందించలేను. ఈ పరిస్థితుల్లో నేను అసోషియేషన్‌లో వుండకూడదంటున్నారు గనుక యీ ఉత్తరాన్నే నా రాజీనామాగా భావించగలరు

ఇట్లు జమున

* * *

శ్రీమతి జమునగారికి,

మిమ్మల్ని తక్షణం అసోసియేషన్ నుంచి తొలగించాము. మీ సంజాయిషీ రేపు సాయంత్రంలోగా తెలియజెయ్యాలి.

అధ్యక్షులు

తె. సి. అ. అసోసియేషన్

* * *

తె. సి. అ. అసోసియేషన్ అధ్యక్షులకు,

నన్ను అసోసియేషన్ నుంచి తొలగించినట్టు రాశారు, సంతోషం! మళ్ళీ నా సంజాయిషీ దేనికి? నేను మీ అసోసియేషన్‌లో లేకపోయిన తర్వాత నేను మీకు ఏది ఏమని చెప్పాలట సంజాయిషీ? నాకు యీ విధమైన ఉత్తరాలు రాసే అధికారం మీకు యికముందు లేదు. యీ మీ లెటరు చేరకముందే నేను మీకు నా రాజీనామా పంపించాను. రాజీనామా చేసిన వాళ్ళని తొలగించడం అన్నప్రశ్న ఎందుకేర్పడుతుంది!— నన్నేదో హింసపెట్టాలన్న మీ నైజం బైటపడుతోందే తప్ప?

ఇట్లు జమున

* * *

శ్రీమతి జమునగారికి,

మీరు రాజీనామా లేఖ రాసినది వాస్తవం. కాని మేము తొలగించనిదే మీరు రాజీనామా చెయ్యకూడదు. అది అసోసియేషన్ గౌరవాన్ని దెబ్బ తీస్తుంది. కనుక మీ రాజీనామాతో నిమిత్తం లేకుండా మాకున్న అధికారాన్ని పురస్కరించుకుని మేము మిమ్మల్ని తొలగించాం. తొలగించకూడదు అని మీరు రిక్వెస్టు చేసే అవకాశాన్ని మీకిస్తూ సమాధానం చెప్పమన్నాం. వెంటనే చెప్పగలరు.

అధ్యక్షులు

తె. సి. అ. అసోసియేషన్

* * *

తె. సి. అ. అసోసియేషన్ అధ్యక్షులకు,

దేనికీ ఎవర్నీ ఎందునా రిక్వెస్టులుచేసే అవసరమూ ఖర్మా నాకు లేదు. ఇక ముందు నాకు యిలాటి లేఖలు రాసే అధికారం మీకు లేదని తెలియజేస్తున్నాను మరోసారి. సీరియస్‌గా భావించగలరు.

ఇట్లు జమున

* * *

శ్రీమతి జమునగారికి,

దేశంలో పోస్టాఫీసులూ స్టాంపులూ కవర్లూ మాఆఫీసులో లెటరు హెడ్డూ వున్నంతకాలం ఉత్తరాలు రాయకూడదన్న అధికారం మీకు లేదు. మీ లేఖ మన కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధం. ఎవరికో ఒకరికి ఎప్పటి కప్పుడు ఏవో నోటీసులు పంపిస్తూ వుండకపోతే అసోసియేషన్ దిన దిన కార్యక్రమాలూ పరువు ప్రతిష్టలూ దెబ్బ తింటాయి. కొన్నాళ్ళు హీరో కృష్ణకు పంపించాము. తర్వాత కొన్నాళ్ళు వాణిశ్రీకి పంపించాము. ఇప్పుడు మీకు పంపిస్తున్నాము. మీ గొడవ చల్లారిపోతే అప్పుడాలోచిస్తాం ఏ జగ్గయ్యగారికి పంపాలా అక్కినేనికిపంపాలా రామారావుకి పంపాలా అన్నది. కనుక మీ లేఖను ఉపసంహరించుకుని వెంటనే సంజాయిషీ చెప్పగలరు.

అధ్యక్షులు

తె. సి. అ. అసోసియేషన్

* * *

తె. సి. అ. ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షులకు,

శ్రీమతి జమునగారి దగ్గర ఆమెకూ మీ అసోసియేషన్‌కూ చెందిన కరస్పాండెన్స్ చూశాను. మీ చివరి లేఖ మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది నాకు. సంఘంలో సభ్యులుకాని అక్కినేని మీదా రామారావు మీదా ఎలా యాక్షన్ తీసుకోగలరు మీరు? ఏం సంజాయిషీలు అడగ్గలరు మీరు? మీ వివరణను ఆశిస్తున్నాను.

కాగడా శర్మ

* * *

శ్రీ కాగడా శర్మగారికి,

శ్రీమతి జమున గారికి రాసిన మా ఆఖరులేఖను మీరు శ్రద్ధగా చదివివుండరు. శ్రద్ధగా చదివితే మీకు సందేహాలు రావన్నది మాకు గట్టిగా తెలుసు. అసోసియేషన్ నుంచి తొలగించబడే వాళ్ళకి అసోయేషన్‌లో సభ్యత్వం వుండితీరాలన్నదేదీలేదు. అసోసియేషన్ అన్నది వ్యక్తులకూ వ్యక్తుల పలుకుబడులకూ అతీతమైనది. గమనించగలరు.

అధ్యక్షులు

తె. సి. అ. అసోసియేషన్

* * *

శ్రీమతి జమునగారికి,

ఇది వరకు జరిగినవేవో జరిగాయి. ఇప్పుడు మళ్ళీ మీరు శ్రీకాకుళం అంటూ గుంటూరు అంటూ ఏవో సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు పూనుకున్నట్టు తెలుస్తోంది. మీరే గాక మా అసోసియేషన్‌లోని మరి కొందరు సభ్యురాళ్ళను "ఇండ్యూస్" చేసి మీతో తీసుకుపోతున్నట్టు కూడా తెలుస్తోంది. మీ కార్యక్రమాల్లో పాల్గొనే అధికారం వాళ్ళకి లేదు. ఇది పరోక్షంగా మా అసోసియేషన్ను దెబ్బ తియ్యడానికి ఉద్దేశించిన చర్యగా మేము భావిస్తున్నాము. మా అసోసియేషన్‌కు చెందిన ఆర్టిస్టుల్ని మీ కార్యక్రమాలకు తీసుకుపోతే వారి నందర్నీ మేము అసోసియేషన్ నుంచి తొలగించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ ప్రయత్నాలు చూస్తూ వుంటే తెలుగు సినిమా ఆర్టిస్టుల సంఘం నుంచి మగవాళ్ళను వదిలేసి ఆడవాళ్ళను వేరే అసోసియేషన్‌గా మార్చే ధోరణి కనిపిస్తోంది. మా అసోసియేషన్‌లోని ఆడవాళ్ళను మీరు ఎంతగా ఇండ్యూస్ చేసి తీసుకుపోయినా వాళ్ళని మేము ఒదలబోము. కనుక మా ఆడవాళ్ళని మాకు ఒదిలెయ్యగలరు.

అధ్యక్షులు

తె. సి. అ. అసోసియేషన్

* * *

తె. సి. అ. అసోసియేషన్ అధ్యక్షులకు,

మీ ఆడవాళ్ళని నేను కిడ్నాప్ చేసి తీసుకుపోవడంలేదు. వాళ్ళకి కూడా నా కార్యక్రమాల మీద నమ్మకముంది గనుకా నా మీద గౌరవం వుందిగనుకా నాతో నా కార్యక్రమాల కోసం వస్తున్నారు. అలా కాదనుకుంటే మీ ఆడవాళ్ళను మీరు అదుపులో పెట్టుకోవచ్చును.

ఇట్లు జమున

* * *

శ్రీమతి జమున గారికి,

మీ సమాధానం వెక్కిరింపుగా భావిస్తున్నాము. కాగా మీతో బాటు మీ కార్యక్రమాల్లో పాల్గొనే మా అసోసియేషన్ సభ్యురాంద్రందరికీ అలా పాల్గొన వద్దని నోటీసులు పంపిస్తున్నాము. మరొక్క విషయం. మా మగవాళ్ళ సహకారం సన్నిహితత్వం లేకుండా ప్రతి దానికీ మీ ఆడవాళ్ళందరూ బస్సుల్లో బయలుదేరి పోతుంటే, ఎప్పుడో ఏ ముసలమ్మో మీ బస్సుక్రింద పడి చస్తుంది. అది దెయ్యమై మిమ్మల్ని పీక్కుతింటుంది. కాదంటే ముసలమ్మల మీద ఒట్టు. బాగా ఆలోచించుకుని మా ఆడవాళ్ళని ఒదిలేసి మీ రొక్కరే ఆ బస్సుల్లో వెళ్ళగలరు.

అధ్యక్షులు

తె. సి. అ. అసోసియేషన్

* * *

తె. సి. అ. అసోసియేషన్ అధ్యక్షులకు,

మీరు రాసినట్టుగానే మొన్న మా బస్సుక్రింద ఓ ముసలమ్మ పడి గాంధీ

(తరువాయి 13 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

వై. కె. మూర్తి—విజయవాడ

మధ్యలో మబ్బులు కమ్మినా కాగడా మళ్ళీ పూర్వపు స్థాయికి చేరుకుంది. జోరుగా పోతోంది. మీకు మీరే సాటి. మీ తర్వాత వారసుణ్ణి తయారు చేస్తున్నారా లేదా?

రచన అన్నది కూడా ఒక కళే. కళా కారులు కార్ఖానాల్లో తయారు కారు. పుడతారు!

సలీమ్‌ఖాన్—రేపల్లె

బాగా చదువుకున్న వాళ్ళూ తెలివి తేటలు కలవాళ్ళూ కూడా తప్పుడు పన్లు చేస్తుంటారు. రెండో పెళ్ళి చేసుకోవడం ఉంచుకోవడం అనేవి తప్పుడు పనులని తెలియదా వాళ్ళకి?

తెలియదు. తెలిస్తే ఎందుక చేస్తారు. బాగా చదువూ తెలివితేటలూ వున్న వాళ్ళకే మెంటల్ కంపేనియన్ కావాలి. సొంత పెళ్ళాంలో దొరక్క పోవచ్చు ఆ సరుకు!

ఆరాధ్యుల సుందర్రావు—రాజమండ్రి

హీరో కృష్ణ తొలిసారిగా తెర మీద కనిపించింది జగ్గయ్యగారి పదండి ముందుకు చిత్రంలో గదా! కాని తన తొలి చిత్రం తేనె మనసులు అని చెప్పుకుంటారెందుకు?

పెళ్ళి గురించి చెప్పుకుంటారే తప్ప అంతకు ముందు చాటు మాటుగా జరిగిన చిన్న చిన్న సంఘటనలను ఎకరవు పెడతారా ఎవరైనా మీ పిచ్చి గాని! తేనె మనసుల్లో కృష్ణ హీరో లెంకకు చేరాడు! అది ముఖ్యం!!

వి. కె. హరినాథ్—నిర్మల్

శర్మాజీ! మీకు స్విమ్మింగ్ అంటే యిష్టమేనా?

ఇష్టమే - మొత్తంగా మునిగిపోయే లోతు లేనంతవరకూ. మరీ లోతంటే మహా చిరాకు నాకు!!

అమితాబ్ బచ్చన్ కోసం ఏమైనా త్యాగం చేస్తానంటుంది రేఖ. "ఏమైనా" అంటే?

ఏదైనా వుంటే అని కావచ్చు అర్థం. ఆమె దగ్గరేముంది యింకామిగిలింది!!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

కొత్తగా కొంచెం కొంచెంగా పరిచయమైన ఆడపిల్లను మీరు ఎలా టేకిల్ చేస్తారు?

ఆడవాళ్ళు రెండు రకాలు. ఇష్టముంటే యే యిబ్బందీ పడకుండా తలూపి తలుపేసే వాళ్ళు ఒక రకం. ఇష్టమున్నా ఎంత ధైర్యం వీడికి అన్న ఆత్మాభిమానానికి పోయేది రెండో రకం. మొదటి రకాన్ని ధారాళంగా అడిగేస్తాను "నీ కభ్యంతరం లేకపోతే కొంచెం వ్యభిచారం చేద్దాం వస్తావా" అని. రెండో రకాన్ని అలా అడిగితే చెప్పురాల గొడుతుంది ఎత్తు చెప్పుతో! కొన్నాళ్ళు చూపూ చూపూ కలపడం మాటా మాటా విసరడం చెయ్యీ చెయ్యీ తగలడం యిరుకు దార్లో తప్పుకుందుకు నటిస్తూనే చిన్న దేము



ఉడిపిలో రూమ్ బుక్ చేశాను. కాలేజి ఒదిలెయ్యగానే తొమ్మిదో నెంబరు బస్సెక్కి అక్కడ దిగిపో. ఎదురు చూస్తూ వుంటాను అని చెప్పొచ్చు, యిదే సిటీ అయి ఆపిల్ల ఆమాత్రం చనువిచ్చినదైతే. పల్లెటూళ్ళలో ఆ సౌకర్యాలు ఉండవు గనుక ఊరు దాటి ఏ తోపుకో పోక తప్పదు ఎవరూ చూడకుండా అటూయిటూ చూసుకుని! 'ఎదురీత'లో చూడచ్చు యీ పల్లెసీమల సౌందర్యాన్ని!!

ల్లాటివి నడపడం ఎన్నో జరగాలి బాగుంటుంది?

ఆ టేకిలింగ్‌లో!

మళ్ళీ బ్రహ్మాండమైన విజయాల్ని సాధించింది మీ జనతా. మీకు చాలా ఆనందంగానూ గర్వంగానూ వుందనుకుంటాను?

చాలా విచారంగా వుంది. కళ్ళంట నీళ్ళు తిరిగిపోతున్నాయి. గుండె కుమిలిపోతోంది. కో అంటే కో అని పలికే కోయిలా, బయ్ అంటే బయ్ మని జవాబిచ్చే కుక్కా లేనప్పుడు ప్రయోజనం శూన్యం. నిన్నటిదాకా లోక్ సభలోనూ అసెంబ్లీల్లోనూ తెగమొరిగాం మేము. ఇప్పుడు పదవుల్లోకి వచ్చిన మమ్మల్ని చూసి మొరగే దిక్కు లేకుండా పోయింది. తుడిచి పెట్టుకుని పోయింది ఇందిర కాంగ్రెస్! రేపట్నుంచి ఇదో రకం చీకటి తిరిగి మనకి!

ఈసారి యిండియా ప్రెసిడెంటు ఎవరైతే సుప్రీమ్ కోర్టు జడ్జిలాటి వ్యక్తి ప్రెసిడెంటుగానూ హైకోర్టుజడ్జిలాటివ్యక్తులు గవర్నర్లుగానూ వస్తే బాగుంటుంది. ఈ రబ్బరుస్టాంపు ఉద్యోగాలకి కాస్తయినా రాణింపు ఏర్పడుతుంది! తదితరులు ఎవరు వచ్చినా ఒక్కటే— ఎలా తిడితే అలా పడుండే సొంత పెళ్ళం బెటర్ అంత కంటె!!

ఓ మనిషి తిరిగి చూడులో కె. విజయ ఎలా వుంది మీకు?

నాకు బాగా చనువై మా వీధి చివర్న ఎందుకుండకూడదు (ఇంటి ఎదురుగా వుంటే యిబ్బంది) అనిపించింది. అంత చక్కటి సొడుగులు సాగిన పసందైన పిల్లను వదిలేసి చచ్చిపోయిన ఆ భర్త పరమ నిర్భాగ్యుడు. బ్రతికుంటే మరోసారి చంపిపారేసే వాణ్ణి నేను. అంత మంచి పిల్ల దొరి

కాక అర్ధాయుష్కుడుగా చావడానికెలా బుద్ధి పుట్టిందో ఆ మొగుడికి!!

మీరెన్ని రాసినా ఎలా రాసినా నాకు జయసుధ అంటే మహా "యిది"! ఏమంటారు?

నాకు మాత్రంలేదేమిటి ఏదో రాస్తాను గాని!

ఇప్పుడున్న మన తారల్లోకి నిఖార్సైన అందగత్తె జయసుధ. కాదనగలరా?

కడు చక్కటి నటికూడా అని మన షారా ఒప్పుకున్నాను అన్నపూర్ణావారి ప్రేమలేఖల్లో చూసిన తర్వాత. మన హీరోలకంటె హుందాగానటించాడు, కనిపించాడు అనంతనాగ్!

కె. ఎస్. రావు—రాజోలు

నాకు జయప్రద అన్నా ఆ సుతారమైన సౌందర్యమన్నా ఎంతో అభిమానం. నా స్నేహితుడికి రాజా చూసిన తర్వాత అవర్ణ తప్పితే ఏ హీరోయినూ కూడా నచ్చడం లేదు. కారణం?

కొంతమందికి పెసరట్టూ అల్లప్పచ్చడీ యిష్టం. మరికొంతమందికి దిబ్బరొట్టీ పండు మిరపకాయ పచ్చడీ యిష్టం. పెసరట్టు మీద మోజున్నవాడు దిబ్బరొట్టిని ఏవగించుకుంటాడని కూడా నేననుకోను! అవసరాన్నిబట్టీ అప్పుడప్పుడు దేర్పడే అభిరుచుల్లో మార్పుని బట్టీ ఇదేయిష్టం అదికాదు అన్నదేదీ వుండదు!

రోజారమణి ముఖంమీద ఎన్ని మొటిమలువచ్చినా, పొడుగంతగా లేకపోయినా నాకేమో ఆ అమ్మాయే కావాలనిపిస్తుంది. మీ సలహా?

అనిపించనివ్వండి! తప్పేముంది అందులో!!!

అప్పటి హోంమంత్రి మొన్నటి ముఖ్యమంత్రి యిప్పుడు జైలుకు పోబోతున్నాడు ఒక కుర్రాడి చావుకు కారకుడుగా! కరుణాకరన్‌ను గురించి జాలికలగడం లేదూ మీకు?

సంజయ్ గాంధీ మీదకూడా వుంది జాలి నాకు. కాని ఏం లాభం? నాకు దొరకని అందగత్తె లెందర్నో రోజు కిద్దరేసి ముగ్గురేసి చొప్పున వాడి పారేశాడు. బాగుండకూడ దలాటి వాళ్ళు! అ వచ్చింది తన కొడుకే అయుంటే అంతటి చిత్రహింసలకు గురయి చచ్చివుంటే ఏంచేసేవాడట కరుణాకరన్!?

జి. భోగేశ్వర్రావు—శివపేట

"హృదయం పసిపాపలాటిది. అది ఏది చూసినా కావాలంటుంది"—ఓ కవిగారి సుభాషితమిది, ఆయన చెప్పినట్టే నావసి హృదయం నాకు మంజుల కావాలంటోంది. ఏంచెయ్యాలి?

హృదయం పసిపాపలాటిదే కాని వచ్చిన ఖర్మల్లా ఆడవాళ్ళందరూ మంచివాళ్ళు కారు. నువ్వంటే నాకిష్టం నాకు నువ్వు కావాలనిపిస్తోంది అన్న విజంచెప్పేస్తే అదేదో పెద్ద తప్పులా

ఎడిటర్స్ మెయిల్

కొంపలంటుకుపోయినట్టుగా గొగ్గోలు పడిపోయి నానా గోలా చేసేస్తారు కొందరు ఊరూవాడా! వాళ్ళ దగ్గర మనం మన పసితనాన్ని కాస్త అదుపులో పెట్టుకోక తప్పదు. సినిమా కవుల సుభాషితాల్ని సీరియస్‌గా తీసుకోకండి బాబూ!

మా ఇంటిపక్క ఒక అమ్మాయికి ఒళ్ళొచ్చింది. వయసొచ్చింది. కాని ఏమీ రానట్టు చిన్న పిల్లలా ప్రవర్తిస్తుంది. మీ సలహా ఏమిటి?

రానున్న "పంచాయితీ" చూడండి. ఏది ఎంతగా తెలియకపోయినా చాటుకి లాక్కుంటే కిక్కురుమన దెవత్తి అని నిరూపించబోతోంది రమాప్రభ! బంగారక్కలో మీ రిప్పు డడిగిన దాసరి ప్రశ్నకు సరైన జవాబుందందులో!!

జయలలిత గోవాలో ప్రసవించి వచ్చిందట?

కామకలాపాలైనా బయటపడతాయే తప్ప ప్రసవాల విషయాలు బైటకు రావు తారల విషయంలో! నాకేమీ తెలియదు. నన్ను ఒదిలెయ్యండి!!

భోగాపురపు రమణమూర్తి—కొండాపురం

జయప్రద చచ్చిపోయిన తర్వాతకూడా జయసుధను పెళ్ళాడడానికి నిరాకరిస్తాడు శోభన్‌బాబు జీవితనౌకలో! ఏమిటంటారు సరైన రీజను?

శోభన్‌ను గదిలోకి పిల్చి మంచంమీద పారేసి తను మీద పడిపోయుంటే (పల్లెసీమలో శ్రీధర్ మీద పడ్డట్టు) ఎలావుండేదో! మొత్తంమీద జయసుధ గట్టి పట్టు పట్టలేదు. పోయిందెలాగూ పోయింది పెళ్ళంటూ ఒక్కచోట కట్టుబడిపోవడ మెందుకులే అనుకుని వుండచ్చు శోభన్‌బాబు కూడా!

వై.వి.ఎస్. శర్మ—తాడేపల్లిగూడెం

జయప్రద చక్కని నటి. మంచి పర్సనాలిటీ. కాని ఆనాటి సావిత్రి జమున వగైరాల స్థాయికి వస్తుందన్న నమ్మకం లేదు నాకు. కారణం చెప్పగలరా?

చక్కటి తార కావాలంటే మరొక్క రెండేళ్ళు బొద్దుగా ఎదగనివ్వండి అప్పుడు తప్పకుండా వేషం యిస్తాను అన్నార్ట ఒకప్పుడు శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు జయప్రద తండ్రి గారితో. శ్రీరాములుగారు కొందర వడిపోయారు పడతిగా పక్వానికి రాకుండానే! వయస్సుతోబాటు ఒక రకం సహజమైన ఎక్స్‌ప్రెషన్ ఏర్పడుతుందాడదానికి ముఖంలో!

అంతంత నిండు సొష్టవాల విరుపమాన సుందరి జయంతి ఎందుకింతగా వెనక్కి పోయినట్టు? విచారంగాలేదు మీకు?

వాగురించి నేను విచారించకుందుకే నాకు టైమ్‌లేదు. ఎందర్ని గురించో విచారించే అవకాశ మెక్కడిది? మందు అచ్చితంగా బంద్ అంటున్నాడు మా గవర్నరు పట్వారీ. సిగరెట్టు పెట్టి రేటు పెంచి పారేసింది మనం ఎన్నుకున్న మన జనతా! ఎన్ని లేవు గనుక మనం చేసుకున్న పన్లకి మనం "విచారించ" వలసినవి? అవిడెందుకు వెనక బడిందో అది అవిడే 'విచారించు'కో వలసిన విషయం!

రాజసులోచన పొంగులూ పరువాలూ అ బలమైన "మొదళ్ళూ" యింక కనబడవా మనకు!?

వయస్సుతో బాటు మొదళ్లు కూడా మెత్తబడతాయి. మెత్తబడ్డ "బలాలు" మోజు పుట్టించవు, మరీ అవసరమున్నప్పుడు కాస్త కనిపుట్టి స్తాయే తప్ప! అయినా చాలామంది "లేటెస్టు" సరుకు కన్నా ఆ సొగసులే బాగున్నాయి యిప్పటికీ నాకు!

ఆంధ్రపత్రికలో జి. వి. జి.? వాట్ ఎబౌట్ శ్రీనివాస్?

ఇద్దరు అవసర మయారట యిప్పుడా పత్రికకు! ఏమైనా దినపత్రికల విలేఖర్లకు డిమాండ్ పడిపోయిందిప్పుడు వీక్లీలు వచ్చేశాక!

ఎ. వీరబ్రహ్మాచారి—మిర్యాలగూడెం

సీతమ్మ సంతానం చూశారా? జయసుధ బ్రహ్మాండమైన ఫైట్ చేసిందందులో అరి తేరిన మగవాళ్ళతో!

జయసుధే కాదు ఆడదన్నది ఎవ్వత్తయినా సరే లంగా పైకిలాగి రంగంలోకి దూకితే ఫినిష్ ఎంతమందైనా సరే. కారణం మగవాళ్ళ చూపు ఆమె కొట్టే దెబ్బ మీదుండదు. తన్నులు తింటున్నా చూపు మాత్రం ఎక్కడో బిగిసిపోతుంది. నేచురల్ వీక్నెస్!



ఆలోచనలో పడ్డ ఆడదాన్ని కన్విన్స్ చెయ్యడానికి కాస్త టైమ్ పడుతుంది. ఆలోచనలో పడింవంటేనే సగం దార్లోకి వచ్చిందన్నది తేలిపోతుంది. జయలక్ష్మి కాస్త సెటిల్ అయిందన్న భరోసా ఏర్పడింది చంద్రమోహన్‌కి. ఎటో దారిచూపిస్తున్నాడు. ఓ చెయ్యి పట్టుకున్నాడు కూడా. మనస్సు ఒద్దన్నా దేహం ముందడుగు వెయ్యక తప్పదు. చంద్రమోహన్ సిరోధ్ రెడీ చేసుకున్నాడో లేదో ప్రపూర్ణావారి "బలే అల్లుడు"లో చూస్తాం మనం! జేలంటుకంటె బలమైన బిగి గల విగ్రహంతో కొట్టుకుపోతోంది యీమధ్య జయలక్ష్మి!

శర్మాజీ! మీరెప్పుడైనా బ్లూ సినిమాలు చూశారా? మద్రాసువస్తే చూసే అవకాశం కలిగిస్తారా?

నేను చూడలేదు. చూసేవాళ్ళంటే అసహ్యం నాకు. ఎంతో ఖర్మకాలితే తప్ప ఆ పాపిష్టి పనికి పూనుకోరు! మగతనం వుండాలి. దానికీ కాస్త సిగ్గుండాలి ఆడదానిలాగే!

కష్టపడేది మనం, చెమట్లు కక్కేది మనం, సర్వం ధారపోసేది మనం, పైగా డబ్బివ్వడం కూడా మనమే! ఏమిటీ దారుణం? అవిడెందుకివ్వదు మనకు?

ఇదే అడిగాను నేనోచోట ఓ పిల్లని. లోపలకు పోయి ఐహొందలు పట్టుకొచ్చి నాచేతిలోపెట్టి మరెక్కడికైనా పొండి అంది! డబ్బు తిరిగి చేతిలో కుక్కేసి రెండూ గట్టిగా పట్టేసుకున్నాను—కాళ్ళు!

విజయలలిత అరెస్టు వార్త బాధకలిగించింది. ఏం చేసింది అంత పాడు పని?

అరెస్టు కావడానికి పాడుపనే చెయ్యనక్కర్లేదు యీ రోజుల్లో. బ్లాకులో బ్రాందీ అమ్ముతున్నాడని ఒకణ్ణి పట్టించాడు పోలీసులకు యీమధ్య నా మిత్రుడొకడు. పోలీసులు 'ఏదో' కారణంగా అతణ్ణి ఒదిలేసి మావాడి మీద రోడ్డు పక్కన పాస్‌కు పోయాడన్న నేరం మీద కేసులో తోసి పారేసారు. సంతోషంగా జీపు ఎక్కి చక్కాపోయాడు బ్లాక్ మార్కెటీర్! విజయలలిత తెరమీద కనిపించేంత అరిందాకాదు. పరమబేలం. మానసికంగా పచ్చి పసిపాప. అదే ఆమె నేరం కావచ్చు!

కె. ఎస్. రావు—రాజోలు

రాత్రంతా మందూ మగువా అని గడిపేస్తే పగలల్లా బద్ధకంగా నీరసంగా వుండదూ?

బద్ధకం నీరసం వచ్చేంత చచ్చు పనెందుకు చెయ్యాలి మనం! హుషారూ ఉత్తేజం కొత్త కాంతి ఏర్పడతాయి చేసే వయస్సులో చేస్తే. ఏమిటీవేళ హీరోలా వెలిగిపోతున్నారు అంది యీమధ్య ఓ పిల్ల నేను కనబడగానే. రాత్రంతా యింత సుందరంగా జరిగిపోయింది మీ అక్కదగ్గర అన్నాను! ఛీ ఛీ.... ఎంత పచ్చిగా నిక్కచ్చిగా చెప్పేస్తారు చటుక్కున జవాబు అంది కళ్ళల్లో కళ్ళుపెట్టి కూర్చుని కాళ్ళు అటూ యిటూ యూడిస్తూ. దువ్వుకున్న కాస్త క్రాపు ఉబ్బరంగా రేగిపోయింది తర్వాత!!

పనిమనిషి పనిమనిషి అంటున్నారప్పుడప్పుడు. జాగ్రత్త శర్మగారూ! ప్రతి పనిమనిషీ మనిమనిషికాదు. ఒళ్ళు హూనం చేసేస్తుంది ఒక్కొక్కత్తి?!

అది నాకు తెలుసు. అందుకే నాలుగు నెలలు ఓపిక పట్టాను ఓ ఫెళ ఫెళ్ళాడే పనిపిల్ల దగ్గర. మీరన్నట్టు ఏమడిగితే ఎలా కొడుతుందో, పదిమందినీ పట్టుకొచ్చి కొట్టిస్తుందో అని భయం.

(తరువాయి 11వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైద్రాబాద్

తప్పల్లో చుక్కెయ్! బాగుంది స్లోగన్! ఆంధ్ర ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ లక్షా ముందే ఋణంగా యిస్తుందట! మద్రాసులో ఏముంది స్ట్రిక్ట్ ప్రొహిబిషన్ తప్ప! మార్చెయ్యండి మకాం రాజమండ్రికి! తీసేద్దాం ఒక సినిమా. ఏమంటారు?


ప్రజల డబ్బు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వం కనుక ఎలాగైనా తగలెయ్యగలదు ఆ డబ్బు. అందులో మనం కూడా భాగ మెందుకు ఖర్మ! రాజమండ్రిలో మాత్రమేముందట యిప్పుడు? ఒట్టి దెజర్టు ఆ కళా కాంతి ఎప్పుడో చచ్చాయి అధికార్ల కూ చట్టానికి తెగ "నీతి" ఒంట బట్టి!

నెల్లాళ్ళలో ఓ పద్నాలుగు రీళ్ళు చుట్టిపారేసి జిల్లాల వాళ్ళ ముఖాన పారెయ్యవచ్చు. ఆ ప్రొఫిట్‌తో నెక్స్ట్ మంత్ ఒక ప్లెన్ కొనుక్కోవచ్చు. ఏమంటారు?

జిల్లాల వాళ్ళు లేరిప్పుడు. అయిపోయింది వాళ్ళ పనికూడా. ఇప్పుడు సినిమా తీస్తే అన్ని లక్షలూ మనం ఖర్చుపెట్టి ప్రింట్లు కూడా తీసి డిస్ట్రిబ్యూటర్‌కి యివ్వాలి! అప్పుడు కూడా అతడిష్టం మెచ్చినప్పుడే విడుదల చేస్తాడు దాన్ని. అతగాడి డబ్బు వచ్చేంతవరకూ (కమీషన్) ఆడుకుంటాడు. మనకి నెత్తికి చేతులే!!

ఓ పిల్ల ఓ బస్ స్టాప్‌లో నిలబడింది. అక్కడ కొట్లో వేళ్ళాడుతున్న కాగడాకేసి చూసి చూసి ఎవరూ చూడకుండా ఛటుక్కున ఓ కాపీ లాక్కుని హాండ్ బేగ్‌లో కుక్కుకుని రూపాయి యిచ్చేసి ఛటుక్కున దూకేసింది ఓ బస్సులోకి! ఎందుకంత భయం ఆమెకు కాగడా కొనుక్కుందుకు?

దేశంలో దొంగలూ దొంగతనాలూ దొంగ బుద్ధులూ పెరిగిపోయాయి. నీతిగా బ్రతికే వాళ్ళు బ్రతుకంతేమరి!!



ఎత్తుపల్లాల్నే కొత్తలుగా పట్టుకుపోయి టైలర్ బట్టలు కుట్టాడా, టైలరు కుట్టిన బట్టల్లో ఎత్తుపల్లాలింత చిక్కగా ఎడ్జస్టు అయిపోయాయా అన్నది ఒక ప్రశ్నే మరి! ఇది ఒళ్ళు విరుచుకోవడం కాదు, ఏ ఎలకనో పట్టడానికి పెట్టిన పోను! 'దేవుడిచ్చిన భార్య' లో జయలలిత కొత్తలివి!

ఎ. దుర్గారావు—విజయవాడ

నేను నా లెటర్లో జయవిజయ పేరు ఖచ్చితంగా వ్రాశాను. మీరు పేరు వదిలిపెట్టి ప్రచురించారు. ఏం? పేర్లుప్రచురించడానికి భయం వేస్తోందా?

ఆడవాళ్ళు తప్పులు చెయ్యొచ్చు. మనం మందలించనూ వచ్చు. మరీ మగవాళ్ళమీద విరుచుకు పడ్డట్టుగా విరుచుకు పడితే భరించలేరు. కుమిలిపోతారు. అది నేను భరించలేను. ఆ మాత్రం మానవత్వం వుండవద్దా మగవాడన్నవాడికి?!

బొబ్బు వీర్రాజు—ద్రోణాచలం

ఏమైపోయినట్టు కాంగ్రెస్?

కొబ్బరి కాయలో ముక్కని వెన్నెల తినేసినట్టు తప్పుడు పనులు తినేశాయి. సర్వనాశనం చేసిన వాళ్ళే యిప్పటికీ సర్వాధికార్లుగా నిలబడ్డారు ఆ పార్టీకి! ఏం బ్రతుకుతుందింక!!

70 ఎం. ఎం 16 ఎం. ఎం. పేర్గాంచిన గల యిద్దరు యువతులు ఏక కాలంలో లభిస్తే మీరు ఎవర్ని ఎన్నుకుంటారు?

విలువల్లు నిలువు నిలువునా దహించుకుపోతూ పొడుగాటి కత్తితో కదనరంగానికి కదిలిపోయే వాడికి "ఎదిరి" లావెంత పొడుగెంత అన్న ప్రశ్న ఏర్పడదు. వాటాన్నిటి ఎటు వందు దొరికితే అటు నరికిపారేస్తాడు!!

సి. వి. చలపతిరావు—గుడివాడ

ఆకలి రుచి ఎరుగదు. నిద్ర సుఖమెరుగదు. దురద సిగ్గెరగదు.... తర్వాత.... వూహించగలరా?

నీతి విజమెరుగదు!

ఎస్. హరగోపాల్—గిద్దలూరు

జ్యోతి చిత్రలో వాణిశ్రీ కామెంట్. శ్యామ్ బెనిగల్‌తో మేరేజ్ వార్త అబద్ధం! అర్ధరహితమైన వ్రాతలకూ మానవత్వంలేని మనుషులకూ విలువ యివ్వకండి అని జవాబు! ఏం చెబుతారు మీ రిప్పుడు?

ఆ వార్త ప్రచురించిన పేజీమీద, అన్ని పేజీలమీదా వున్నదానికి భిన్నంగా ఏప్రిల్ ఒకటి అనివుంది. ఏ ప్రిల్‌ఫూల్ సరదాలు మనకూ సహజమే! సరదాకు సంతోషించలేని అన్‌కల్చర్డ్ ఆర్టిస్టు అనుకోలేదు నేను వాణిశ్రీని. మానవత్వం గురించి మాట్లాడింది! తనకూ తన ఆర్టిస్టుల అసోసియేషన్‌కూ జరిగిన అసహ్యాకరమైన రగడలో తనకు బాసటగా నిలబడ్డ పత్రిక ఒక్క కాగడాయే అన్నది మరచిపోయింది. దీన్నిబట్టి పరిశ్రమలో వాణిశ్రీ వంటి వారిలో పెంపొందిన "విశ్వాసం" ఎటువంటిదో వూహించగలరు మీరు. విశ్వాస హీనులకన్న భయంకరమైన శత్రువు మెరుగన్నాడు షేక్స్‌పియర్. Look like an innocent flower and be a serpent under it అన్నాడుకూడా ఆడదానికొక సందేశంగా! పట్టించుకోకూడదిలాటివి. ఇంతకీ ఆ భాష వాణిశ్రీదికాదు నాకు తెలిసినంతవరకూ! ఒదిలేద్దాం!

కె. భాస్కరరావు—మర్గుళ్ళ

వ్యభిచారాన్ని ద్వేషిస్తూను.నూఅసహ్యించుకుంటాను నేను....కాని మీరేమో....?

నేనూ అసహ్యించుకుంటాను. మంచిపనికి పెట్టిన పెద్ద పేర్లవి!

మీరేది రాసినా, అది నాకు నచ్చకపోయినా మీ రాతలు మెచ్చుకుంటాను. విసుర్లుగా కనిపిస్తాయి మీ వాక్యాలు. అందరూ రాస్తారు గాని యీ విసుర్లు మరొకళ్ళకి రావు. కారణం?

అందరికీ వస్తే కాగడాను పది పైసలకి కూడా కొనరెవరూ! ఏదైనా ఒక రకం ప్రాక్టీసే!

విప్పారవ్వాలు

(13వ పేజీ తరువాయి)

వీర దక్షిణాది పిల్ల కాంపిటీషన్‌కు తట్టుకోవడం కష్టం అన్నాడాయన. మగవాడంటే మృగంలా చూస్తూ దూరదూరంగా వుండే యిలాటిపిల్ల పైకి రావడం కల్లోమాట అనికూడా అనేశాడట! విసిగిపోయుంటుంది ప్రాణం పాపం అతగాడికి!

• • •

జార్జి ఫెర్నాండేస్ పోలిక గల ఒక "లేబర్ లీడర్" కథలో (హిందీ) లేబర్ లీడర్‌గా సంజీవ్‌కుమార్ నటిస్తున్న వార్త పాఠకులెరిగినదే. ఆ చిత్రంలో జయప్రకాష్ పాత్రకు ప్రాణ్ ను అడిగారట. ప్రాణ్ ముందుగా స్క్రిప్టు తనకి యివ్వమన్నాడట."లివింగ్ పేట్రియాట్" పాత్ర నిర్వహించడం అంటే అంత తేలికైన పని కాదన్నాడట. మన అక్కినేనినో నందమూరినో అడిగుండాల్సింది ఆ నిర్మాత. అమాంతంగా ఒప్పేసుకునే వారు జైలుగోడ ఎంత ఎత్తుంటుందో ఎప్పుడూ తెలియక పోయినా!!

• • •

పద్మాసతి పిక్చర్సువారు తీస్తున్న 'హాత్ కి సఫాయి' తెలుగు చిత్రంలో ఒక ముఖ్య పాత్రకు జమునను అడిగారు ఆ చిత్ర దర్శకులు శ్రీ మల్లిఖార్జునరావు స్వయంగా కలుసుకుని. ఒప్పందం కుదరలేదు. 'ఆయన నాతో డబ్బు విషయమే మాట్లాడలేదు' అంటుంది జమున. "ఆమె ఎక్కువ డబ్బడిగింది. మేము ఆఫర్ చేసిన రేటుకి ఒప్పుకోలేదు" అంటారు నిర్మాతలు! తనకి ఒక మంచి చిత్రమూ మంచి పాత్రా 'అక్రమంగా' పోయాయని బాధ పడింది జమున. 'జమున ఒప్పుకోలేదు గనుకనే సంగీతను వేసుకోవలసి వచ్చింది' అంటారు నిర్మాతలు. యీ మధ్య మన సినిమాల్లో ఒక గొప్ప "శుభ" ప్రదమైన మార్పు వచ్చింది. ఏ పాత్రకు ఎవరయినా పనికొస్తారు. కాకీగా వుండాలి, కాల్‌షీట్లు యివ్వాలి, అంతే! 'ఒక దీపం వెలిగింది' లో శుభ నటించిన బ్రహ్మాండమైన పాత్రను పోగొట్టుకుంది జమున అలనాడు. అది శుభ మార్కెట్‌కు కారణం అయింది. ఇప్పుడు సంగీతకు ఛాన్సిచ్చింది. సాటి కళాకారుల అప్‌కమింగ్ ఆర్టిస్టుల అభ్యున్నతిని కోరుకోవడంలో జమునకు దీటుబారు మరెవరూ!!

• • •

ఈ మధ్య ఒక తెలుగు నిర్మాత కృష్ణ షావుకారు జానకి వగైరా ప్రముఖ తారలనూ కె. కె. శర్మ వంటి సాదా నటీ నటులనూ ఔట్‌డోర్ షూటింగుకు తీసుకు పోయాడొక వూరుకు. షూటింగు అయిపోయిన తర్వాత నిర్మాతగాని ఆయన తాలూకు వాళ్ళు గాని కనిపించలేదట! ఆర్టిస్టు హొటల్ బిల్సుకు సొంత డబ్బు పేజేసి దొరికిన రైల్లో విమానమో ఎక్కి బ్రతుకు జీవుడా అని వచ్చి పడ్డారు మద్రాసులో. నిర్మాత వీళ్ళందరికీ ముందుగా యిచ్చిన చెక్కులన్నీ తిరుగుటపాలో తిరిగి చక్కా వచ్చాయి బేంకుల నుంచి! పాపం శర్మలాటి వాళ్ళ జేబులో డబ్బు లేక, యిచ్చే నాథుడు దొరక్క నానా హింసా పడి నకనకలాడే ఆకలి కడుపులతో చేరుకోగలిగారు ఎలాగో మద్రాసుకు! నిర్మాత చెక్కు యిచ్చేస్తే చాలు అది చెల్లుతుందో చెల్లదో చూసుకోకుండా, బయలుదేరమంటే చాలు ఎక్కడకి తీసుకు వెడతాడో తీసుకెళ్ళి అన్నం పెట్టగలడో లేదో చూసుకోకుండా ఛల్ మోహనరంగా అని బయలుదేరేస్తున్నారు నటీనటులు! ఈ నిర్మాతను గురించేనట షావుకారు జానకి సావనగాళ్ళు శతదినోత్సవంలో అంత ఘాటుగా దులిపి పారేసింది! నిర్మాత తప్పేముంది? అతడి దగ్గర డబ్బులేదు!!

• • •

ఈ మధ్య ఒక ప్రసిద్ధ తెలుగు తారవయా ఒంగోలు ఎక్కడికో పోతోందట ఔట్‌డోర్ షూటింగుకి. దార్లో కారుకి కాస్త ట్రబుల్ ఏర్పడి అయిదు నిమిషాలు ఆగిపోతే చుట్టూ జనం చేరి "ఏమమ్మా ఇందిరమ్మ కోడలా బాగున్నావా?" అని కుశల ప్రశ్నలడిగారట. ఆమె చిరాకు పడితే "పోన్లేమ్మా! పోయిన వాడెలాగూ పోయాడు. మరొకడెవడో దొరకడు గనుకనా? చిరాకు పడకు" అని ఓదార్చారట! "ఫూల్స్, ఎంత ధైర్యం వీళ్ళకి? సంస్కారం లేని మృగాలు" అనుకుందట ఆమె! నిజమే. యీ జనానికి ఎప్పుడు బుద్ధొస్తుందో చెప్పలేం!

• • •

నటుడూ నిర్మాతా బాలయ్యకు అవసరమనుకుని యీ మధ్య కాగడా శర్మ ఓ కుర్రాణ్ణి రికమెండ్ చేశాడు వీలైతే ఏదైనా వేషం యివ్వమని. ఆ కుర్రాడు బాలయ్య దగ్గరకు వెడితే "కాగడాశర్మ రికమెండ్ చేసేవాడూ నేను యిచ్చేవాణ్ణినా?" అన్నట్ట అదోలా సీరియస్‌గా టాప్ పోజు పెట్టి! కాగడాశర్మకు రికమెండ్ చేసే జబ్బొకటి లేకపోతే బొబ్బిలి యుద్ధంలో బాలయ్య, మైరావణలో శోభన్‌బాబూ వుండి వుండేవాళ్ళు కాదు అనాడు! తప్పుడు పన్లు చేసినప్పుడు అనుభవించవలసిందే ఫలితం మరి!!

• • •



కారున్న వాడికి తప్పకుండా డబ్బుకూడా వుంటుందన్న కోరిక సహజం అధునాతనంగా బ్రతికే ఆడపిల్లల్లో. ఎక్కించుకుని కొంత దూరం పోయాక "పెట్రోలయిపోయినట్టుంది. పర్సు పట్రావడం మరచిపోయాను" అంటూ ఆమె హాండ్ బేగ్‌లోకి చూసే కుర్రాళ్ళు కూడా సహజమే. యీమధ్య యిలాగే జరిగింది ఓ కుర్రాడి విషయంలో హాండ్ బేగ్‌లో నిరోధ్ లున్నాయే తప్ప డబ్బులు తగల్లేదు. చూద్దాం యీ యిద్దరి (గిరిబాబు కాంచన) కథ ఏమిటో ఎలా ముగుస్తుందో "ఇంద్రధనుస్సు"లో!

పరకాయ ప్రవేశం

నమస్కారం ప్రభాకర రెడ్డిగారూ?

నమస్కారం. కులాసా? చాలా రోజులైంది చూసి!

అవును. కులాసా. ఒక చిన్న ప్రశ్న!

అడగండి!

మీరు తెలుగు సినీ ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కదా?

అవును!

అందుకే మీ దగ్గరకు వచ్చాను. ఏమిటి నాలుగు నెలలకోసారి యీ దుమారాలు?

ఏ దుమారాలు?

ఆంధ్రా యాజిటేషన్ టైమ్‌లో కృష్ణకి సంజాయిషీ నోటీసులు, ఆ తర్వాత వాణిశ్రీకి నోటీసులు, కొన్నాళ్ళు జగ్గయ్య గారితో కలతలు, యిప్పుడు జమున గారితో న్యూసెన్సు....

మీరు భాష కొంచెం సవ్యంగా వాడాలి. ఇదంతా న్యూసెన్సు ఎందుకౌతుంది?

కాక? అస్తమానూ ఎవరో ఒకరిమీద చర్యలూ వాళ్ళు ధిక్కరించడాలూ రాజీనామాలూ ఏమిటివన్నీ?

ఇవన్నీ మా అసోసియేషన్ క్రమశిక్షణకు చెందిన సత్సాంప్రదాయాలు!

క్రమశిక్షణ అవసరమే. కాని ఏం సాధించగలిగారు మీరు? ఎవర్ని సాధించగలిగారు? ఎవరి తప్పుల్ని సరిదిద్ద గలిగారు? అసలు తప్పులెవరు చేశారు?

కొందరు తప్పులు చేస్తూ వుంటారు. మేము సరిదిద్దుతూ వుంటాం. అదంతా న్యూసెన్సు అని మీరన కూడదు!

ఎవరి తప్పులు సరిదిద్ద గలిగారు! అసలు ఎవరు ఏ తప్పు చేశారు?

మీరే అన్నారుగా ఆంధ్రాయాజిటేషన్ టైమ్‌లో కృష్ణకు నోటీసులు పంపామని. అతడు ఖాతరు చెయ్యలేదు. దానికి మేమేం చెయ్యగలం?

ఏమీ చెయ్యలేనప్పుడు నోటీసులెందుకు?

అది క్రమ శిక్షణకు చెందిన సాంప్రదాయం!

మొన్న అక్కినేనికి జరిగిన సన్మానంలో ప్రసంగిస్తూ మీరు "మాలో మా సంఘాల్లో తప్పొప్పులుంటే మరచిపోవాల"ని మనవి చేశారు. ఏమిటా తప్పు మీరు చేసింది!

మేము చెయ్యలేదు. సంఘం సమిష్టి నిర్ణయానికి వ్యతిరేకంగా కృష్ణచేశాడు. ఆ కారణంగా రామారావూ నాగేశ్వరావూ సంఘంలో చేరము అన్నారు. తనమీద మేము తీసుకోదల్చిన చర్యల్ని కృష్ణ గర్హించాడు. మేము ఏమీ చెయ్యలేక పోయాం. అవన్నీ మరచి పొమ్మని అడిగాను ఆ సభలో అక్కినేనిని! తప్పేముంది?

ఏమీలేదు! అలాగే వాణిశ్రీ మీద చర్య! ఆమె విజయ నిర్మల్ని దేవదాసుని ఏమన్నదో లేదో అది స్వల్పవిషయం. కాని మీరందరూ విరుచుకు పడ్డారు ఏదో చేసేస్తామంటూ. ఏం చెయ్య గలిగారు?

క్షమాపణ చెప్పించుకున్నాం!

ఏమని?

అదే నాకు సరిగ్గా తెలియడంలేదు యిప్పటికీ!

ఆమె క్షమాపణ చెప్పిందా?

గుర్తులేదు. జరిగిపోయినవన్నీ కెలక కూడదు మీరు!

ఎందుకని?

అందరికీ పరువున్న వాళ్ళమే గనుక!

మరి యిప్పుడు జమునతో గొడవ దేనికి! సర్దుకు పోతే పోదా?

పోతుంది. కాని మా సంఘం పరువు ఏమౌతుంది?

వాణిశ్రీ ధిక్కరించినప్పుడేమైందట?

అవి మరిచి పోదాం అని చెప్పలేదూ!?

ఇదీ మరచి పోకూడదు?

ఎలా మరచిపోతాం! జమున రాజీనామా చేసేసింది!

పీడ వదిలింది. ఎందుకింత గోల!

ఆమెపేరు తెచ్చేసుకుంటోంది!

తెచ్చుకోనివ్వండి. మీరూ తెచ్చుకోండి.

ఆమె మీద ఆగ్రహం దేనికి?

ఆగ్రహం లేదు మాకు. కాని కొత్త అనుమతి కోరాలిగా మిమ్మల్ని?

ఏమని?

నేను పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటాను పర్మిషన్ యివ్వండి అని!

నేను పెళ్ళి చేసుకుంటాను సుఖపడతాను సినిమాలు ఒదిలేస్తాను అనుకుంటే అందుకు కూడా మీ పర్మిషన్ అవసరమా?

నాన్సెన్స్! ఆమెకు పెళ్ళయిపోయింది. మళ్ళీ ఎందు కడుగుతుంది? యీక్వశ్చన్ యిర్రిలివెంట్?

పపోజ్! పెళ్ళయిపోయిందే అనుకోండి ....ఇప్పుడు నేను మొగుడి దగ్గర పడుకోను అంటుంది. అందుక్కూడా మీ పర్మిషన్ అవసరమా?

అది అవసరమా కాదా అన్నది మా ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయిస్తుంది!

ఇలాటి వన్నీ వ్యక్తిగతాలు. వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారాలకూ మీ ఎగ్జిక్యూటివ్‌కూ సంబంధం?

ఒక్కసారి ఎవరైనా సంఘంలో సభ్యులైతే తప్పదివన్నీ!

వెరీగుడ్! డెమొక్రసీ అంటేయిది! మీ అసోసియేషన్‌లో నేవుండి! వస్తాను!!

స్పెషల్ న్యూస్

విజయవంతమైన చిత్రాలకు శతదినోత్సవాలు జరుపుకుంటున్నాము. ఇది మామూలు పద్ధతైపోయింది. ఇందులో కొత్తదనం లేదు. ఫెయిలయిన చిత్రాలు ఎందుకు ఫెయిల్ అయాయన్నది కూడా యిలాటి సభలు పెట్టుకుని మనం చర్చించుకోవడం అవసరం అన్నారు పలుసార్లు అల్లు రామలింగయ్య శతదినోత్సవ సభల్లో.

"మన దరిద్రం" చిత్రం దారుణంగా ఫెయిలయింది యీమధ్య. మూడో రోజుకే వెళ్ళిపోయింది ఆ చిత్రం థియేటర్లనుంచి. శోభన్‌బాబు జయసుధ జయప్రద రామలింగయ్య సత్యనారాయణ సూర్యకాంతం వగైరా మహా నటనటీ మణులు నటించిన చిత్రమిది. విశ్వనాథ్ దర్శకుడు. మహాదేవన్ సంగీతం. అల్లు వారి అభ్యర్థనమీద "ఫెయిల్యూర్ ఉత్సవం" ఏర్పాటు చెయ్యబడింది ఉడ్‌లాండ్స్‌లో. కొత్త రకం సభ గనుక పరిశ్రమలోని ప్రతిఒక్కరూ హాజరయారు. యీ ఫెయిల్యూర్ సభకు శ్రీ. బి. ఎన్. అధ్యక్షత వహించారు.

తొలి పలుకులో అధ్యక్షులు ఆ కాలంలో తను సినిమాలు తీసేరోజుల్లో ఉప్పొంగిన కళను గురించి ప్రశంసించుకున్నారు. మల్లీశ్వరిని గురించి అందులోని మేఘాల పోకడను గురించీ రామారావు వీపు మీద పుట్టుమచ్చ గురించీ వివరించారు. యీ కాలంలో యిలాటి చిన్న చిన్న జాగ్రత్తలు కూడా తీసుకోవడంలేదు దర్శకులు అనిఆరోపించారు.

విశ్వనాథ్‌కు కొన్త కళ్ళు ఎర్రబడ్డాయి.. తను తీసిన సిరి సిరి మువ్వ మల్లీశ్వరికి మించిన కళాఖండమే నన్నారు. పల్లెటూళ్ళో ఆదేవుడి వూరేగింపూ అజనం ఆ సాలా అద్భుతలూ తియ్యాలంటే బి. ఎన్. గారికి వచ్చే జన్మకూడా సాధ్యం కాదు అన్నారు. సభ చప్పట్లు కొట్టింది. "మన దరిద్రం"ఫెయిల్యూర్‌కు కారణం నిర్మాత దక్షతలేనివాడు కావడమేకారణం అన్నారు. ఆ ... పరుగెత్తుకుంటే కళ బ్రేక్‌లో తినే కల్లుదోపెల్లోంచి రాల్తుందా? అన్నారు. నిర్మాత కిక్కురు మనలేదు.

సంగీతంలో స్వారస్యం కొరవడింది అని నా అనుమానం అన్నారు దాశరధి. మీరు రాసిన పాటలు అంత బాగా తగులడ్డాయి అన్నారు మహాదేవన్. ఒక్కపాట రాయడానికి మీరు చించిపారేసిన కాగితాల ఖరీదు కంటె ఖర్చు కాలేదు నా పాట రికార్డింగ్‌కి అన్నారు. దాశరధి చిన్నబుచ్చుకున్నారు. పాత్రలకి తగిన నటీ నటుల ఎన్నిక సరిగ్గా జరగలేదు అన్నారు కొత్త ధీమాగా శోభన్‌బాబు. రమాప్రభ చప్పట్లు కొట్టింది మొదటి లోపం హీరోదే అన్నట్టుగా, క్రింద కూర్చున్న కాగడాశర్మకు సంజ్ఞచేసి వెక్కిరిస్తూ. "తప్పు!వింటే బాగుండదు!" అన్నాడు శర్మ సంజ్ఞగా. ఏమైనా పాత్రల బరువుకు నటీ నటులు తూగలేదు అన్నారు అల్లు రామలింగయ్య. ఎంతెంత బరువులైనా మొయ్యగలరు మన నటీమణులు, ఆఫ్టారల్ యీ పాత్రల బరువెంత, నేను నమ్మను అన్నాడు రాజాబాబు హాస్యధ్వానాలు మిన్ను ముడుతుండగా. చిత్రంలో పెక్సున్న హీరోయిన్స్ ఉన్నారేగాని సెక్స్ ఎక్కడా కనబడలేదు అన్నారు రేప్ ఘట్టాల్లో పాల్గొన్న మోహన్‌బాబు. కనబడకపోతే మీ ఖర్మ మాకేంతక్కువ అంటూ ఒక్క దులుపు దులిపింది పైట జయసుధ. సెక్సంటే జనానికి తెలుసు తీసేవాళ్ళకి మీకేం తెలుసు అంటూ లంగా ఎత్తి రెండు దులుపులు దులిపి చక్కాపోయింది బయటకు జ్యోతిలక్ష్మి! అసలు కథలో వుంది ప్రధానమైన లోపం. నేటివిటీలేదు. ఘట్టాలు పండలేదు. అన్నారు రామలింగయ్య. కథకుడు మహారథికి మండిపోయింది.మీసం మెలేసి లేచినిలబడ్డాడు. నేను ఎనిమిది చిత్రాలకు రాశాను. ఏడు హిట్ అయాయి. యీ చిత్రం ఖర్మ యిలా కాలితే ఏదీమంది అన్నాడు. ఈ కథ చాలా గొప్ప సందేశాత్మకమైనది. కాని దర్శకుడికి ఆల్‌రెడీ వచ్చిన బేడ్ నేమ్ కారణంగా దెబ్బతింది అని నా ఉద్దేశం అన్నారు దాసరి. నీకు రాలేదా బేడ్ నేమ్? గుడ్‌నేమ్ వున్న వాడెవడు అసలు? అంటూ విరుచుకుపడ్డారు విశ్వనాథ్! వేదిక మీద పరస్పరం విరుచుకు పడుతున్న ప్రముఖుల్ని సర్దబోయి రెడ్డిగారు క్రిందపడ్డారు!

ఇదంతా నా ఖర్మ నాదురదృష్టం. మీతప్పేవరిదీలేదు. మీకో దండంఅన్నాడు నిర్మాత సభకు సాష్టంగపడి!!

(From our Missing Correspondent)

సంజయ్‌కు "లోకంచుట్టిన"తార స్వాగతం

బీదర్ చరిత్ర ప్రశిద్ధిగల చిన్న టౌన్, టౌన్ అంటే టౌన్‌కూడా కాదు. దాదాపు చెప్పాలంటే యిరవై నాలుగుగంటలూ నిద్రపోతున్నట్టు కనిపించే చిన్న గ్రామం. ఎక్కడా ఏ ప్రతిధ్వనీ వుండదు.

"లోకం చుట్టిన" ప్రఖ్యాత తెలుగు తమిళ తార ఒకామె ఆవూళ్ళో సాయంత్రం నుంచి రాత్రి పదిగంట లదాకా ఎవరికోసమో దాదాపు ఒంటరిగా ఎదురు చూస్తోందని ఆ వూరుకు తెలియదు. తెలిస్తే చుట్టు పట్ల పలు గ్రామాల ప్రజాసందోహమంతా అక్కడే వుండేది.

ఆ రాత్రి పది గంటలకు వున్నట్టుండి ఒక పెద్దకారూ దాని వెనుక చిన్న కాపలా జీపూ దూసుకుపోయాయి ఆ వూళ్ళోకి. పెద్దకారు కాంపౌండులోకి దూసుకు పోగానే జీపు కొంత దూరం ముందుకు పోయి నిశ్శబ్దంగా నిలిచిపోయింది. పెద్ద కార్లోంచి దిగిన పైజామా లాల్చీ ధరించినవ్యక్తికి నిండుగా దండిగా సెక్సీగా అలంకరించుకున్న "లోకం చుట్టిన" తార సుస్వాగత మిచ్చింది పెద్ద మాలఒకటి మెళ్ళో పారేసి కరచాలనం చేసి.

క్షణం తీరికలేకుండా తెగలోకం చుడుతున్న వీరుడు సంజయ్‌గాంధీ, ఆల్‌రెడీ "లోకంచుట్టిన" ఆ ప్రశిద్ధ తారను అక్కడే వాటేసుకున్నాడు లైట్ల వెలుగు ప్రసరించని ఆ చిన్న చీకట్లో. "లోకంచుట్టిన" నారీ, నాయకుడూ బీదర్‌లో ఆరాత్రి గడిపారన్న వార్త మర్నాటి సాయంకాలానికి గాని తెలియలేదక్కడి ప్రజలకు! లోక్ సభ ఎన్నికలకు ముందుజరిగిన మరో కథయిది. లోకంచుట్టడానికి అలవాటు పడ్డవాళ్ళకి ఆచిన్న స్లీపీ విలేజ్ పెద్ద సుఖాన్ని ప్రసాదించిందట ఆరోజున!



ఆ మధ్య ఒక తార యిలాగే ఎదురు చూస్తోంది ఒంటరిగా ఓ ప్రియుడికోసం దరిదాపుల్లో మరొకడెవడూ లేని ఏకాంత ప్రదేశంలో. తర్వాత చిన్నాభిన్నమైపోయిన ఆ దివ్య సుందర విగ్రహాన్ని అర్థ రాత్రిగా ఆసుపత్రిలో పారేశారు వెతికి వెతికి పట్టుకున్న సన్నిహితులు. మంజుల యిలా "ఏ గడుసుపిల్లో"డి కోసం చూస్తోందో ఏ భీభత్సానికి గురౌతుందో ఆ చిత్రంలో చూస్తారు ప్రేక్షకులు. మరీ ఒంటరిగా పుంశకం మగువ క ంత మంచిది కాదీ రోజుల్లో!!

వార్తలు వ్యాఖ్యలు

చక్రధారి శతదినోత్సవం మద్రాసు హోటల్ కోరమాండల్‌లో జరిగింది యీటీవల. అఖండ విజయాన్ని సాధించిన కన్నడ "చక్రధారి" హీరో రాజకుమార్‌కు అక్కినేని చేత శాలువా కప్పించి సన్మానం జరిపించింది శ్రీమతి కృష్ణవేణి. అక్కినేని నటించిన చక్రధారి శత దినోత్సవంలో అక్కినేనికి మారుగా రాజ్‌కుమార్‌కి ఎందుకు జరిపించారు సన్మానం అన్నది పెద్ద ప్రశ్న అయింది సభకు! నాగేశ్వరావు తన ప్రసంగంలో తెలుగు చక్రధారి విజయం సాధించి శతదినోత్సవం జరుపుకున్నందుకు ఆనందం ప్రకటించారు. "ఇలాటి భక్తిరసగాధలు వంద రోజులు నడిచాయా యాభై రోజులు నడిచాయా అన్నది ప్రశ్నకాదు. ప్రస్తుతం అంతగా డబ్బు రాబట్టుకోకపోయినా వీటి ఆదాయం యీ చిత్రాలు తీసినవారి మన వళ్ళకు దక్కుతుంది" అన్నారాయన! శతదినోత్సవానికి చెందిన ఆనంద చిహ్నాలేవీ అంతగా కనబడలేదు అక్కినేనిలో!

* * *

మద్రాసులో వేలాదిమంది వున్నారు డాక్టర్లు. డాక్టర్ ప్రొఫెషన్ను అతి పవిత్రంగా మానవతావాదంతో కాపాడుకునే డాక్టర్లను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. డాక్టర్ లీలావతి డాక్టర్‌లక్ష్మీకాంతన్ డాక్టర్‌బాలకృష్ణ డాక్టర్‌అర్జున్‌దాస్ డాక్టర్ నటరాజన్ డాక్టర్ కృష్ణవంటి హృదయమున్న డాక్టర్లు బహుకొద్దిమంది.మరీకొంతమంది జబ్బేమిటో సరిగ్గా చూడకుండానే ప్రిస్క్రిప్షన్స్ రాసిచ్చేస్తారు రోగులకు. ఓ పసి కుర్రాడికి ఒక బాల్ కాస్త పెద్దదైతే వెంటనే ఆపరేషన్‌కు రెడీ చెయ్యమన్నాడు ఒక డాక్టరు! పెద్దవాళ్ళు చెబితే రెండు రోజులు గచ్చకాయ అరగదీసి రాస్తే అదే నయమైపోయింది ఆ తర్వాత! కొంతమంది డాక్టర్లు ఆది వారాలు హాస్పిటల్స్‌కురారు. ఆదివారాలు ఎవరికీ రోగాలు రావు గనుక!! ఈమధ్య మద్రాసు టి. నగర్ వెస్టుబోగ్‌రోడ్‌లో ఒక చక్కటి నర్సింగ్ హోమ్ వెలసింది. డాక్టర్ జమునాకుమారి రాత్రింబగళ్ళు నిర్వహిస్తోంది హాస్పిటల్ను. టైమింగ్స్ లేవు. ఎప్పుడైనా ఎవరైనా వెళ్ళవచ్చు చికిత్సకు. మంచి హస్తవాసి గల డాక్టరు. నవ్వు గాని డాక్టర్‌గాని కళగా అందంగా ప్రసన్నంగా కనిపించినప్పుడే రోగి జబ్బు సగం నయమైపోతుంది. డాక్టర్ జమునా కుమారి వృత్తిలో గొప్ప నిదే కాదు సగం వ్యాధిని నయం చెయ్యగలిగిన సురుచిర శుభప్రద సుందరాంగికూడా అంటే ఆమెకు కోపం రాకూడదు మరి!!

* * *

మద్రాసు 'శుభం'లో కూడా సిరిసిరి మువ్వ శతదినోత్సవం జరుపుకుంది జూన్ 25వ తేదీని.

ఇటీవలి సినిమా చరిత్రలో సంచలనం రగిల్చిన చిత్రమిది. దర్శకుడు విశ్వనాథ్‌కు వజ్రాలకిరీటం తగిలించి జీవితంలో వచ్చిన చెడ్డపేరు మరుగుపరిచేసింది. తొలిచిత్రంతోనే అసాధారణ స్థాయికి ఆర్థికంగా చేరుకున్నాడు నిర్మాత. అభినందనీయుడు!

* * *

అన్నపూర్ణావారి "ప్రేమలేఖలు" చిత్రాన్ని అక్కడక్కడ చూడ్డం జరిగింది యీమధ్య. ఒకే తరహా కధలతో ఒకే తరహా ఔట్‌డోర్ లొకేషన్స్‌తో ఒకే తరహా చిత్రీకరణ ధోరణులతో బోరెత్తించేస్తున్న యిటీవలి సినిమాల చరిత్రలో కొన్త రిలీఫ్ ప్రేమలేఖలు. ఎత్తులూ పల్లాలూ తప్పితే ముఖాన్ని తెరమీద రిజిష్టర్ చేసుకోలేక పోతున్నారీ మధ్య కధానాయికలు. జయసుధకు "జ్యోతి" తర్వాత మరో మహోజ్వలమైన పాత్ర లభించింది యిందులో. సాఫ్ కుటుంబగాధలకు పేరెన్నిక గన్న అన్నపూర్ణా సంస్థ, కధాకధనంలో కొన్త సంతృప్తికరమైన విప్లవాత్మక విధానాన్ని కూడా అనుసరించిందీ చిత్రంలో. నెలరోజుల్లో షూటింగూ వారంరోజుల్లో డబ్బింగూ పూర్తయిపోతున్న చిత్రాలు వస్తున్న యీ రోజుల్లో, అన్నపూర్ణావారి యీ చిత్రానికి షూటింగ్ కాలం కంటె డబ్బింగ్ కాలమే ఎక్కువ పట్టింది! ఒక షాట్ షాగ్ అయినా, ఒక మాట సరిగా రికార్డ్ కాకపోయినా భరించే మనస్తత్వంకాదు శ్రీ దుక్కిపాటిది. అందుకే ఆ సంస్థ చిత్రాల్లో ఆక్వాలిటీ క్లారిటీ కనిపిస్తాయి. ఏదురీళ్ళు షాగ్ అయిన చిత్రాలుకూడా అలాగే రిలీజ్ అయిపోయాయి యిటీవల!!

మాటామంతీ

(14వ పేజీ తరువాయి)

ఒప్పుకున్నాడు. మరో నిర్మాత కూడా అలాగే యిచ్చాడు.ఆమె రేటు పెరిగింది. పెద్ద హీరోలు తమరేటు పెంచుకున్నారే గాని ఆమె రేటును గురించి ఎప్పుడూ పట్టించుకో లేదట. థ్యాంక్స్ చెప్పింది హాయిగా షూటింగులు సాగుతున్నాయి. అసలు విషయం తేలదు. ఓ రోజున సాహసించాను. "ఊరికే పెంచడంలేదు నీ రేటు" అన్నాను. అదోలా నవ్వుతూ ఎందుకన్నట్టు చూసింది. "నువ్వు ఆ రేటుకు డిజర్వుడు గనుక" అన్నాను. "మీకేం లాభం?" అంది కొంటెగా కాంతిగా కళ్ళల్లో కళ్ళుపెట్టి ఖచ్చితంగా చాలనగా—దానంతట అదే జారిపోయింది పైట— ఆమె తప్పులేదు! "ఆ రోజు ఆ హీరో ఎదురుగా కూర్చున్న భంగిమలో కూర్చో. చూడాలని వుంది" అన్నాను. "ఎలా ?" అంది. బలమైన కాళ్ళూ కొల్తలూ బైటపడేలా లంగా కాళ్ళమధ్యకు తోసుకుని చూడు, నిన్న నీకే కొరుక్కు తినాలనిపిస్తుంది అన్నాను [illegible]కి కోపం రాలేదు. చిరాకు పడలేదు. నేనుచెప్పినట్టుగాకూర్చుంది తనకాళ్ళలోకి తనే చూసుకుంటూ సిగ్గు పడుతూ. "దొంగ! ఎన్నాళ్ళనుంచి వుంది చూపు" అంది ముద్దుగా ముక్కు చిట్లిస్తూ. "అయిపోయింది. సమయం వచ్చేసింద" నిపించిందిమనస్సుకి. ఒళ్ళంతా అదోలా వేడెక్కి పోయింది.చెవుల్లోంచి ముక్కుల్లోంచి ఆవిరిలా వస్తోంది వేడి.

"నాకు జీవితంలో రెండు ధ్యేయాలు వున్నాయి. ఒకటి సాధించాను"అన్నాను. "ఏమిటది" అందామె తను అనుకున్నట్టుగా. "హీరోని కావడం" అన్నాను. కాస్త వెక్కిరించింది "నేనక్కర్లేదా?" అన్నట్టుగా. "రెండోధ్యేయం ?" — ప్రశ్నించింది. "నువ్వు" అన్నాను సీరియస్‌గా యిది లాస్ట్ ట్రైల్ అన్నంత నిబ్బరంగా.

మేకప్‌మేన్‌ని పిల్చి యింటికి ఫోన్ చెయ్యమని చెప్పింది. ఏర్పాట్లు అర్థమై పోయాయి. షాట్ రెడీ అని పిల్చాడు అసిస్టెంటు దర్శకుడు. అది ఆఖరు షాట్ ఆ రోజుకి. షాట్ పూర్తయింది. దర్శకుడికి నమస్కారంచేసి పోతూ పోతూ నా దగ్గరకు వచ్చి "ఏం తింటారు? మీ కిష్టమైన దేమిటి?" అంది ఏకాంతంగా.


"ఏమీతినను కాస్త నరమాంసంతప్ప" అన్నాను ఛలోక్తిగా. "అదొక్కటే చాలా?" అంది కన్ను కాస్త కొట్టి ముక్కు బిగించి కొంటెగా. "చాలు" అన్నాను ఎత్తుల్లోకి కళ్ళు దూర్చేసి.

"అదే తిందురుగాని,రండి...."అంది తను దారి తీస్తూ. ఆమె కార్లో వెళ్ళిపోయింది. రాత్రి తొమ్మిదింటికి డబ్బింగు వుందని యింట్లో చెప్పి వెళ్ళాను. కారు దిగి దిగగానే ఎదురొచ్చి షేక్‌హాండ్ యిచ్చి తిన్నగా సావిట్లోంచి గదిలోకి లాక్కుపోయింది.

"రొయ్యల వేపుడు, గుడ్డు పులుసు, చికెన్...." ఏకరువు పెడుతూ ఫ్రిజ్‌లోంచి స్కాచ్ తీసి టీపాయ్ మీద పెట్టింది. తలుపు గడియ వేసింది. ఒక్కసారి మీదకు లాక్కుని చేతులకు సరిపోయిన ఆ విగ్రహాన్ని అమాంతం బెడ్ మీద పారేశాను. "ఏమిటంత తొందరబ్బా" అంది బోర్లా దొర్లి అంత తొందరగా దొరకనన్నట్టుగా. మీద పడి చేతులు ముందుకు పోనిచ్చాను. సిగ్గెక్కువై పోయి మామూలు వైపుకు తిరిగింది.

తెల్లవారు ఝామున యింటికి చేరాను. అందరూ నిద్రపోతున్నారు. హాయిగా పడుకున్నాను. పదిహేనేళ్ళకోరిక-ఆరాటం-అన్నీ తీరిపోయాయి.

ఇప్పటికీ జంటగానే వున్నాం. నటిస్తూనే వున్నాం. ఎంతమందిని చూసినా ఎన్ని అనుభవించినా మరెప్పటికయినా వస్తుందా యిలాటి విగ్రహం వున్న తార అనిపిస్తూనే వుంది. జవాబు యిప్పట్లో దొరకదు.



ఎమర్జన్సీ పోయి జనతా అధికారంలోకి వచ్చాక ఎంత నాసిరకం షేవింగ్ బ్లేడ్స్ వస్తున్నాయో చెప్పడానికి యీ పోజిప్పించి వుంటాడు జయసుధ చేత "ఎదురీత" దర్శకుడు. మాట తప్పితే "తెగడం" తగ్గిపోయిందీ మధ్య వస్తున్న బ్లేడ్సులో!

సిసింద్రీలు

(13వ పేజీ తరువాయి)

ఎంగళుక్కు ఎది యిష్టమో అదిదా నాంగళ్ పణ్ణవోం. ఇదికి అప్పరం యింద మాదిరిదా లెటర్ ఎళదక్కూడాదు. ఇందమాదిరి ఉంగళై ఎలొవ్ పణ్ణాళ్ ఎన్ కళ్యాణ విషయత్తిల్ కూడా సింగళ్ ఇంటర్ ఫియర్ ఆవింగో. చుమ్మా తమాషా యిరికా? ఉంగ అసోసియేషన్ కిదిదా సీరియస్ వార్నింగ్. యిందమాదిరి లెటర్స్ యినిమేల్ ఎళిదక్కూడాదు. యింద మాదిరి యిన్నోరు నోటీస్ వందా నా చుమ్మా వుట్టుడమాట్టేన్....

ఇట్లు మంజుల

* * *

కుమారి మంజులగారికి,

అనవసరంగా మీకు కోపం వచ్చింది. ఆ ఉత్తరం మీకు ఉద్దేశ పూర్వకంగా రాయలేదు. శుభకీ షమతకీ రాశాము. చిన్నవాళ్ళం గనుక మాకే రాశారా అని వాళ్ళు అడగవచ్చు రేపు మమ్మల్ని. కాగా ఒక పెద్ద తారకుకూడా రాస్తే సరిపోతుందనుకున్నాము. మీకు రాసిన లెటరు అసలు మీకు అందలేదనుకోండి. మేము రాయలేదనుకుంటాము.

అధ్యక్షులు
తె. సి. ఆ. అసోసియేషన్

* * *

తె. సి. ఆ. అసోసియేషన్ అధ్యక్షులకు,

మీరు జమునగారికీ మంజులగారికీ మరికొందరికీ రాసిన ఉత్తరాలూ నోటీసులూ అన్నీ చదివాను. ఏదో వాళ్ళగొడవ వాళ్ళుపడుతున్నారు. మీకెందుకు చెప్పండి? మీరుకూడా కొన్ని మంచి పన్లు చెయ్యవచ్చును గదా? ఒక విషయం .... మన అసోసియేషన్ వారంరోజులపాటు దేశమంతా తిరిగి పరిశ్రమలో నకనకలాడే వాళ్ళ ఉద్ధరణకు కొన్ని లక్షలు తెచ్చి ట్రస్టుగా ఏర్పాటు చేశాము గదా! ఎవరెవరికి ఎంతమంది అన్నార్తులకు మనం ఉపకారం చేశామో తెలుసుకోదగునా?....అది అలావుంచితే మేము మొన్న శ్రీకాకుళం పోతున్నప్పుడు మా బస్సుక్రింద ఒక ముసలమ్మ పడి చచ్చిపోయింది. దాదాపు పదిగంటలపాటు బస్సులో శవజాగరణం చేశాం. ఆ ముసలమ్మ ఎవరు? ఆమె వెనుక వున్నవాళ్ళెవరు? వాళ్ళకి ఆ ముసలమ్మే ఆధారమైతే యికముందు ఆ కుటుంబం మనుగడ ఎలా? ఇవి కాస్త ఆలోచించి, మన బస్సు క్రింద పడింది గనుక మన ట్రస్టు లోంచి కొంచెం సహాయం చేస్తే వచ్చేజన్మకి ఆమె సినీతారగా పుట్టి మన అసోసియేషన్ సభ్యుల సంఖ్యను పెంచే అవకాశం ఏర్పడవచ్చు గదా! వచ్చే జన్మకైనా మీరు జమున గార్ని సాధించాలంటే జమున బస్సు క్రిందపడి చచ్చిన ముసలమ్మ ఆత్మశాంతి కోసం ఆకుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మరో శిఖండిని పుట్టించవచ్చును గదా! తప్పకుండా ఆ ముసలమ్మ జమునమీద కక్ష కట్టి వుంటుంది. యీ అవకాశాన్ని మన అసోసియేషన్ సద్వినియోగం చేసుకుంటుందని ఆశిస్తున్నాను.

ఆడమెంబర్ల విప్లవాభివందనములతో
ఇట్లు సూర్యకాంతం

ఎదురీత

హిందీ చిత్రం "అమానుష్" తెలుగు చిత్రం "ఎదురీత"కు ఆధారమట. అమానుష్‌ను గురించి గొప్పగా చెప్పారు పలువురు. ఎదురీత చూసిన తర్వాత అమానుష్‌లో ఏం గొప్పదనముందో అర్థంకాలేదు అస్మదాదులకు.

వి.యస్. ఆర్. స్వామి సమర్పించిన చిత్రం"ఎదురీత".కాగా కథకంటె పాత్రలకంటె పాత్రధారులకంటె ఆయన కెమెరా పనితనమే ఆద్యంతమూ ఆకర్షిస్తుంది చిత్రంలో! లొకేషన్స్‌లో షూటింగ్స్ ప్రకృతి దృశ్యాలూ సూర్యోదయాస్తమయాలూ వగైరా అన్నీ కవితావేశంతో తీర్చి దిద్దబడ్డాయి. ప్రేమించిన పిల్ల కారణంగానూ అవినీతిపరుల విద్రోహం కారణంగానూ, మనసు వికలమైన కథానాయకుడు నాటుసారాకు అలవాటుపడగా అతణ్ణి తిరిగి తీర్చిదిద్దడంలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు సంఘ సంస్కర్తగా వ్యవహరించడం అసహజంగానే కనిపించినా, కథానాయకుడు యన్.టి. రామారావు గనుక జగ్గయ్య వృత్తి ధర్మానికి అంతకంటే ఆస్కారం వుండదు! పోలీసు ఆఫీసరు విజృంభించవలసిన సంఘటనలలో కూడా తను హీరో గనుక రామారావే విజృంభిస్తూ వుంటాడు. సంఘాన్నీ సంఘ దురాచారాల్నీ, పూజారుల్నీ,పంతుళ్ళనీ, తూర్పార పడుతూ వుంటాడు. ఈ కథలో పంతులు పద్మనాభం చేసిన నేరమొక్కటీ మనకు కనిపించదు, రామారావు మరింత తాగి నాటుసారా అతని నెత్తిమీద పొయ్యడం తప్పితే!

లక్షాధికారిఅయిన రామారావు తాతగారి ఆస్తిని భూషయ్య పాత్రధారి సత్యనారాయణ కాజేసిన ఉదంతం పరిశీలిస్తే ఎంత యీజీగా ఒకరి ఆస్తిని మరొకరు కాజెయ్యవచ్చునన్నది సులువుగా బోధపడుతుంది మనకు. ఈ రోజున ఫిలిం పరిశ్రమలో యన్. టి. ఆర్. డిమాండ్ ఎంతగా వెలిగిపోతోందో చెప్పాలంటే ఇందులో వాణిశ్రీ ఆయనతో మరింత ఒబ్లెయిజింగ్‌నేచర్‌తో నటించడమే సాక్ష్యం. ఈ చిత్రంలో నటించిన పాత్రనే మరొక చిత్రంలో జయసుధకు యిచ్చివుంటే మధ్యలో ఎగ్గొట్టి వుండేది షూటింగుకు! రామారావు నటిస్తున్న చిత్రమనేటప్పటికి పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ ఎంత "దురాశ"పెరిగిపోయిందో అందుకీ పాత్ర ప్రబల సాక్ష్యంగా నిలబడుతుంది.పోలీసు ఇన్‌స్పెక్టర్ రికమెండ్ చేస్తే పెద్ద ఇంజనీర్ ఒకాయన చేతిలోనయా పైసా పెట్టుబడిలేని హీరోకి, (లక్షరూపాయల పర్సు) రివర్‌బెడ్ కాంట్రాక్ట్ ఇవ్వడం అన్నది ఒక్క రామారావు నటించిన కథలకే చెల్లింది!

ఎడిటర్స్ మెయిల్

(8 వ పేజీ తరువాయి)

అక్కణ్ణుంచి జేబులో చిల్లరి నోట్లు కొన్ని ఒదిలేసి కొయ్యకి తగిలించి పడుకునే వాణ్ణి పని కట్టుకుని. ఆమె రోజూ ఉదయం వచ్చి పని చేసి పోయేది. ఓ రోజున జేబులోంచి ఒక రూపాయి మిస్సయింది. రెండో రోజున మరో రూపాయి. నాలుగో రోజున ఐదు కాగితం. పదో రోజున నిద్రపోతున్నట్టుగా నటిస్తూ ఆమె జేబులో చెయ్యి పెట్టగానే టపామని పట్టేసుకున్నాను ఆచెయ్యి! అప్పట్నుంచీ నేనే యిచ్చేవాణ్ణి నెలకి వందో రెండొందలో. మనిషి మారిపోయింది క్రమంగా. కాస్ట్లీ చీరా సన్నటి ఫాషన్ బుల్ బ్లౌజూ తలనిండా పువ్వులూ ఎదిగిన చెక్కిళ్ళలో పల్లటి నిగనిగలూ ఎన్నో వచ్చేశాయి మార్పులు. దేనికైనా కావలసింది ఋర! సాధనమున పనులు సమకూరు ధరలోన!

ఈ రోజుల్లో సతీసావిత్రులూ అవసూయలూనా? ఎవడండి చూస్తాడు?

చెడిపోయిందికూడా పొద్దున్నే లేచి స్నానం చేసి మంచిబట్ట కట్టుకుని కొబ్బరికాయ కొడుతుంది దేవుడికి. ఎన్ని షోలేలు వచ్చినా యుగయుగాలుగా తరతరాలుగా వున్న రక్తం పోలేదుగా మనలో. నేనూ చూస్తాను సావిత్రి బాగుంటే!

జమున మరీ బంగినిపల్లి మామిడి పండులా ఘుమ ఘుమలు కులుకుతోంది పైజాలు చక్కగా పెంచుకుంటూ! కారణం?

కాంపిటీషన్‌కు చెందిన పట్టుదల. ఎప్పట్లా పది పిక్చర్ల ప్రాభవంలో వుండివుంటే సాధ్యం కాదీ సౌందర్యాన్ని నిలుపుకోవడం! సీతాకళ్యాణంలో కనిపించిన కొత్త కుర్రాడు రవిలో (రాముడు) కనిపించే తారుణ్యం నావళీకం తొలివయస్సూ అన్నీ కనిపిస్తున్నాయి యిప్పుడామెలో చిత్రమేమిటోగాని!!

ఎ. అంజన్ కుమార్—నిజామాబాద్

ఈ సంగీతలో ప్రభను చూసి నప్పట్నుంచీ నా మిత్రుడికి మనసు మనస్సులో లేదు. ఎప్పుడూ ప్రభ ప్రభ అంటూ కలవరిస్తున్నాడు. మీ సలహా?

అందుకే నాకు మనస్సంటే తెగమంట. అది తిన్నగా వుండదు. మనల్ని తిన్నగా వుండనివ్వదు. అంతకు తగ్గ కొంత నొకదాన్ని చూసుకుని ఆ మనస్సన్న దాన్ని దానికివేసి చితగ్గొట్టి పారెయ్యమనండి. ఎవరైనా ఒకతె ఆడదన్న తర్వాత అతగాడికంటూ ఆనక్కొట్టుంటే!



కొందరాడవాళ్ళ వయస్సు "యింత" అని చెప్పలేం. వయస్సుతోబాటు ఆకర్షణలు పోటీ పడి పెరుగుతూ వుంటాయి వాళ్ళలో. పద్దెనిమిదేళ్ళ వచ్చి పడుచుదగ్గర యీ పద్మినిని నించోబెట్టి ఎవరు కావాలని అడిగితే పద్మినినే లాక్కుంటాడు మీదకు. కాగా ఆడదానికి వయస్సొక్కటే ముఖ్యంకాదు. జ్యూస్ కాపాడుకోగలిగితే విగ్రహాన్ని పదిలంగా పొందిగ్గా చూసుకోగలిగితే పడుచుకంటె ప్రౌఢ పదింతల "రంజు" సృష్టించగలన్నది తేలుతుంది మనకు! "రాగాలు-అనురాగాలు"లో!

పి. రాజేశ్వర్రావు—గుంటూరు

మంచి పొడుగూ అంతకు తగ్గ వెడల్పూ చక్కటి గుండ్రటి ఎగుభుజాలూ గొప్ప బరువులూ అరటి మానుల్లాటి కాళ్ళు ... అబ్బ! వర్ణించలేం కనకదుర్గను. ఆవిమానవుల్లో మరీ షతి చెడగొట్టేసింది. ఎందుకు తెలుగు చిత్రాల్లో పైకి రాలేక పోతోంది?

ఆ బరువులూ కొల్లలూ సొంతానికి మాత్రమే పొదుపుగా వాడుకుంటూ వుంటారు కొందరు. కనకదుర్గ మరీ పిసినిగొట్టు. పరదాలు కట్టని సంసార పక్షం మనిషి. మరీ సంసార్లంటే మంట మన తెలుగు సినిమా వాళ్ళకి. ఆమె పరిశ్రమలో ఎవరికేం చేసింది గనుక పరిశ్రమ పైకెత్తడానికి!!

మీరెప్పుడూ ఆడవాళ్ళ ఎత్తుల్ని వింధ్య పాత్పరాలతో పోలుస్తారు. వింధ్యసాత్పురాలు ఎక్కడానికేగాని నొక్కడానికి పనికి రావు. తెలుసా?

తెలుసు! ఇక్కడ కూడా చాలామంది ఎత్తులంతే! ఒక్కొక్కప్పుడు తొందరపడితే గుండె పగిలేలా గుచ్చుకుంటాయి కూడా!

జయసుధ దీప లాటి అందగత్తెలిద్దరు మీ ముందు కొచ్చి ఎవరు కావాలంటే ఏం చెబుతారు? ఎవర్ని సెలక్టు చేసుకుంటారు?

నేను చెప్పినట్టు పడుండేదాన్ని నా కిష్టమొచ్చినట్టు స్వేచ్ఛగా సుళ్ళు తిప్పగలిగినదాన్ని ఏ సుశీలనో సుందరమ్మనో పిల్చుకుంటాను యీ సోకాల్డ్ అందగత్తెలకు సాష్టాంగంగా ఒక దండం పెట్టి పంపించేసి. మరీ దీప లాటిది వస్తే అసలు కనిపించను. ఇంట్లో లేనని చెప్పించేస్తాను. అడ్డదిడ్డంగా ఎదిగినదాన్ని చూసినా పురుగును పట్టిన బల్లిని చూసినా మహా భయం మనకి!

సోగ్గాడులో అంతంత సౌష్టవాలతో అరటి బోదెల్లాటి తొడలతో మగతనాన్ని రెచ్చగొట్టి పారేసిన మంజు భార్గవి ఏమైపోయినట్టు?

కొంత మందికి ఆ ఎస్సెట్సు కోనసీమలో వెయ్యెకరాల మాగాణితో సమానం. డబ్బు కోసమే సినిమాల్లో నటించవలసిన ఖర్మ వుండదు కొందరికి! పేరు ప్రఖ్యాతుల మీద ఆశకూడా నశిస్తుంది కావాలనుకున్నదేదైనా కళ్ళ ముందుంటున్నప్పుడు!!

జయమాలిని ఎంత వెదుకుతున్నా ఏమీ కనిపించడం లేదిప్పుడు. ఏమైపోయిందా సరుకంతా?

కరగ్గొట్టి పారేసింది పరిశ్రమ నిండా రెండేళ్ళుకూడా నిండకుండానే! కొంత మంది తాకిడికి కలకాలం తట్టుకోలేరు. తోటకూర కాడల్లా వాడిపోతారు!

దీప సౌష్టవాలు మరీ పెద్దవైపోయాయని బాధపడుతున్నారు మీరు. కె. ఆర్. విజయ కంటేనా?

విజయకు వాటికితగ్గ విగ్రహం వుంది. బరువుల్ని అందంగా చూపించగల వెడల్పు లున్నాయి. విజయ విగ్రహానికీ వయస్సుకీ దీప విగ్రహానికీ వయస్సుకీ తేడా లేదూ? ఉసిరి చెట్టుకి పుచ్చకాయలు కాస్తే ఎలా!!

పి. చంద్రశేఖర్—వరంగల్

రోజా రమణికేమి తక్కువ పెద్ద హీరోయిన్ కాలేకపోతోంది!

రోజా రమణి యీ వయస్సులో కొత్తగా ఫీల్డు కొచ్చివుంటే తప్పకుండా పెద్ద హీరోయిన్ అయివుండేది చక్కగా సంతృప్తిగా పొడుగులు సాగి. చిన్నప్పట్నుంచీ సినిమాల్లో నటించిన ఏ బాలతారా పెద్దదయాక పైకి రాలేదంతగా! ఊహలూ భావాలూ ఆలోచనలూ చిన్న తనం నుంచే రగలడం మొదలై కొత్త వయస్సొచ్చే సరికే "ముదిరి" పోతాయి. కొత్తగా ఏవీ ఎదగవు!!

ఎల్. చంద్రమౌళి—గుంటూరు

శ్రీమతి జమున తారల సంఘానికి రాజీనామా యివ్వడంపై మీవ్యాఖ్య?

జమున కున్న ప్రత్యేకమైన ఆధిక్యత తను గుర్తించడానికి నిరాకరిస్తోంది కొన్నాళ్ళుగా సంఘం. జమునది విప్లవాత్మక స్వభావం. ఎదురు తిరిగింది. అంతే!

కృష్ణ సమర్పించే "హాత్‌కి సఫాయి" తెలుగు చిత్రంలో విజయనిర్మల లేక పోవడానికి కారణం?

కవితలో కృష్ణ లేకపోవడానికి కారణం వుంది కదా ఏదో ఒకటి? అలాగే యిందులో విజయనిర్మల లేకపోతే ఏంమునిగిందట! అయినా ఆమె లేదని అప్పుడే ఎవరు చెప్పారు మీకు!!

జీనత్ అమాన్‌లో ఏం మాయవుందో తెలియదుగాని హిందీ హీరోలందరూ ఆమె వెనక్కాల పడుతున్నారు. ఆ మాత్రం "తెలివి తేటలు" వున్న తారలు మన కెవరూ లేరా?

ఉన్నారు! అంతకంటె తెలివైన వాళ్ళున్నారు. కాని కాస్త పాతివ్రత్యం అడ్డొస్తుంది మన వాళ్ళకి మరీ బాహాటంగా బయట పడాలంటే. కనకదుర్గ తల్చుకుంటే ఓ ఊపు ఊపకలదు

ఎడిటర్స్ మెయిల్

తెలుగు హీరోల్ని. వచ్చిన చిక్కల్లా మన హీరోల్లో కదలిక తక్కువ. ఆడదానిలో యాక్షన్ వున్నా మగాడిలో రియాక్షన్ చావాలిగా!

తమిళనాడులో జనతా రాకపోవడంతో రేపు ఆంధ్రలో ఎన్నికలు జరిగినా ఫలితం అంతే అనిపిస్తోంది. ఏమంటారు?

మహాత్మాగాంధీని జీర్ణించుకున్న జాతి ఏదైనా వుంటే అది మనదే! ఆంధ్రలో జనతాకి యిప్పట్లో స్థానం లేదు!!

ఈసారి వచ్చే ఎన్నికల్లో మీరూ హీరో కృష్ణగారూ జనతాకి బాసటగా విజృంభిస్తారని ఊహించ వచ్చునా?

రకరకాల కారణాలుగా చాలామందికి ఏవగింపు రగిలింది ఆల్ రెడీ జనతా మీద. మద్రాసులో గవర్నరు పట్వారీ ప్రొహిబిషన్ బిగింపు కారణంగా జనతాకి రావలసిన ఓట్లు పన్నెండు లక్షలు రామచంద్రన్‌కు పడ్డాయి! "చట్టం"తో ప్రొహిబిషన్ సాధించలేం అన్నారిప్పుడు రామచంద్రన్ గవర్నర్ బిగింపును కాస్త లూజ్‌చేసి పారేస్తూ! కృష్ణ జనతాకాడిప్పుడు. నేను ఓటు వెయ్యలేదు అసహ్యం రగిలి! రేపు మేము ప్రచారాని కొస్తే గిస్తే జనతాకు వ్యతిరేకంగామాత్రమే రావచ్చు!!

సుదర్శన్—భీమవరం

మురళీమోహన్ చేత కృష్ణుడు వేషం వేయిస్తున్నారు!?

కృష్ణుడు వేషంలో ఎవరైనా బాగుంటారు కాస్త నీలం పులిమి ధగధగలాడే కాస్ట్యూమ్స్ వేసి నెత్తిమీద ఓ కిరీటం పారేస్తే!

దాసరి చిత్రాల్లో టైటిల్స్ చూపించేటప్పుడు అందరి పేర్లకూ మ్యూజిక్ వుంటుంది. ఆయన పేరు వచ్చేసరికి మాత్రం చచ్చేంత నిశ్శబ్దం! ఏమిటి కారణం?

మ్యూజిక్ అన్నది పెద్ద న్యూసెన్సుగా తయారైందీ రోజుల్లో. న్యూసెన్సు తక్కిన వాళ్ళకి రుద్ది తను తప్పించుకోవడం అలవాటాయనకు!

కె. ఎస్. రావు—రాజోలు

నిన్న మొన్నటి పసిపాప దీప అప్పుడే యింత లావుగా భరించరానంత ఎత్తులతో ఊరిపోవడానికి కారణం?

తొందరగా ఎదగడానికీ అర్జంటుగా ఆడ పొంగులు రగలడానికీ పనిగట్టుకుని హార్మోన్స్ యింజక్షన్స్ ఏవో చేయించిందట ఆ మధ్య వాళ్ళమ్మ! పైకొచ్చే అర్హతలున్న పిల్లలు మరి కాస్త అర్జంటుగా సంపాదించెయ్యాలన్న ఆశ సహజం సహజంగా తారల తల్లుల్లో. ఇంజక్షన్స్ ఊహకు మించి పని చేసేశాయి! అప్పుడప్పుడు అవి మన చెప్పుచేతల్లో వుండవు!!



పట్టిమంచాలూ పందిరి మంచాలూ బూరుగు దూది పరుపులూ రోజులు పోయాయి. సినిమావాళ్ళ ధర్మమాఅని తోటలూ తుప్పలూ ముందుకొచ్చేశాయి శృంగార ధర్మంగా. ముల్లు గుచ్చుకున్నా రాయి నలిగినా మన్నుదూరినా ఆబాధ ఆక్షణంలో అర్థం కాదు. ఈపిల్ల పేరు రాజకుమారి. రాజకుమారిక్కూడా తుప్పలమీదే మోజేర్పడిందిప్పుడు! 'తరం మారింది' లోది యీపోజు!

తటవర్తి కృష్ణవేణి—సామర్లకోట

వయస్సు ఉద్రేకంలో గడప దాటిన అమ్మాయికి మీ సలహా?

ఆ గడపకూడా దాటవద్దని. రెండు గడపలు దాటిన ఆడది అక్కడితో ఆగదు!

జయసుధను ఫిలిమ్స్‌లో ప్రవేశ పెట్టింది విజయనిర్మల. ఇప్పుడామె ఉజ్వలంగా వెలిగిపోతోంది. అయినా విజయనిర్మల చిత్రాల్లో కనిపించకపోవడానికి కారణం?

నేను మొదటి వేషాలిప్పిస్తే అందుకుని అంచెలంచెలుగా పైపైకి పోయిన తారలూ హీరోలూ కొందరున్నారిక్కడ. ఎక్కడా ఎవరూ చెప్పుకోలేదు నేను ప్రవేశపెట్టానని. అలాగే విజయనిర్మల పరిశ్రమలో ప్రవేశపెట్టిందన్న గుర్తు ఆ అమ్మాయికి వుంటే గదా విజయనిర్మలకు వుండడానికి! మనం ఎవరికైనా దూరం కావాలనుకుంటే ముందు చెయ్యవలసినపని వాళ్ళకో పెద్ద ఉపకారం చేసిపెట్టడం!!

ఆర్. వి. శేషాద్రి—కర్నూలు

పెళ్ళికాని పిల్లలు పెళ్ళయిన మగవాడి మీద మోజు పడతారు. అలాగే పెళ్ళికాని కుర్రాళ్ళు పెళ్ళయిన పడతులమీద కన్నేస్తారు. ఏమిటి కారణం?

కొద్దోగొప్పో ఎక్స్‌పీరియన్సున్న చోట ప్రత్యేకమైన ఆకర్షణ వుండటం సహజం. పెళ్ళయిన దాన్తో పోతే తనకి రెస్పాన్సిబిలిటీ ఆమెకు ఏహానీ వుండదు మగవాడి దృష్టిలో అలాగే పెళ్ళికాని పిల్ల పెళ్ళయిన వాణ్ణి కోరుకోవడం కూడా. అతగాడికి కొత్త కుర్రాడి కున్న తొందరపాటుండదు. సాఫీగా తన ఫ్యూచర్ను కూడా దృష్టిలో పెట్టుకుని నెమ్మదిగా నిరోధ్‌తో వ్యవహరించేంత టైమ్ తీసుకుంటాడు! దేనికైనా ముఖ్యం భద్రత!

మీరు ప్రతి చిత్రాన్ని విమర్శిస్తారుకదా! మీరెందుకు ఓ మంచి చక్కని చిత్రం తియ్యకూడదు?

అపోజిషన్‌లో వున్నంతవరకే వాగడానికీ తిట్టడానికీ మొరగడానికీ అవకాశం ఎవడికైనా. ప్రభుత్వంలోకి పోయాడా- చచ్చాడే! ఆ అవకాశం మరొకడికి పోతుండప్పుడు. విమర్శించే వాళ్ళు ఉత్తమ చిత్రాలు తియ్యడానికి పనికిరారు. మరింత తగలేస్తారు కళను!

మద్రాసు జర్నలిష్టుల్ని గురించి ఒక వదంతి వుంది. ఒక కవరు చేతిలో పెట్టనిదే ఏదీ రాయరట మీరు! నిజమేనా?

ఆ రోజులు పోయాయి. తారల చుట్టూ తెగ తిరిగేస్తున్నారు తెగపెరిగిపోయిన పత్రికల వాళ్ళు దీపం పురుగుల్లా. వీళ్ళని ఒదిలించుకుంటే చాలని చూసేవాళ్ళుకవర్లు ఎందుకిస్తారిప్పుడు? జర్నలిష్టుకి విలువ చచ్చిపోయింది పూర్తిగా!

ఈ సారి మన తెలుగు తారలలో ఎవరికీ పద్మశ్రీ రాకపోవడానికి కారణం?

అసహ్యం వేసింది యిచ్చేవాళ్ళకీ పుచ్చుకునే వాళ్ళకీ కూడా!

జ్యోతి లక్ష్మికి బలమైన మొదళ్ళయినా వుండేవి. జయమాలినిలో ఏం వుందని అంతగా విడదీసుకుంటుంది అస్తమానూ?

కొత్తగా వచ్చినప్పుడు వుండేది కొద్దో గొప్పో యేవో కాస్త. తర్వాత నలిగి నలిగి కరిగిపోయాయి కండలు. ఏం చేస్తుందామె మాత్రం వున్నదేదో చూపమంటోంటే తప్ప!

ఖాదర్ బాబా—రాజమండ్రి

నాకు తరచు కలలు వస్తాయి. ఏమిటి కారణం?

అజీర్ణం! వారానికోసారి హాఫ్ బాటిల్ ఆముదం కొట్టెయ్యండి హాయిగా?

ఎస్. శేఖర్ రెడ్డి—జనగాన్

నాకు పెళ్ళయింది. కాని మా బంధువుల అమ్మాయి ఒకామెమీద మనసయింది. ఆమెకూ పెళ్ళి అయింది. నేను కనిపించినప్పుడల్లా కమ్మగా నవ్వుతుంది. ఒక్కసారయినా ఆమెతో గడిపితీరాలంటోంది మనస్సు. మీ సలహా?

మీ మనస్సు సంగతి ఆ పిల్ల మొగుడికి ముందే తెలుసునో ఏమోగాని మీకంటె ముందు నాకో ఉత్తరం రాశాడు సరిగ్గా మీలాగే తన ప్రోబ్లెమ్‌ను వివరిస్తూ సలహా చెప్పమని. ఇద్దరూ పరస్పరం ఎడ్జస్టు అవండి—ఫరవాలేదు! ఏం చేస్తారు అంతకంటె మరి? కోరికలు చంపుకోలేరుగా!

యర్రమిల్లి నరసింహం—వి[illegible]

నేను మీకు కథలు పంపాను. నచ్చలేదా?

బ్రహ్మాండంగా వున్నాయి. పేజీలు చిక్కబట్టుకుని త్వరలోనే ఒక్కొక్కటీ ప్రచురిస్తాను. పర్సనల్‌గా జవాబురాయలేకపోయినందుకు అన్యథా అనుకోవద్దు. అలాగే గుంటూరు చలపతిగారు కూడా. చిన్న చిన్న రచనలకు స్వాగతం!

ఉన్నదానితో సరిపెట్టుకుని అందులోనే స్వర్గాన్ని చూసుకోలేను నేను. ఏదో ఒక అసంతృప్తి. ఏం చెయ్యాలి?

ఇదో పెద్ద జబ్బు. మీకేకాదు, మాటికి నూట పదిమందికుండే జబ్బు! లక్షాధికారికీ కోటీశ్వరుడికీ బిచ్చగాడికీ అందరికీ వుంటుంది ఏదో ఒకరకం అసంతృప్తి జీవితంలో. అదేసృష్టి. ఆ సృష్టి నైజాన్ని అతిక్రమించలేం మానవమాత్రులం! ఇది "తీరితే" ఆ అసంతృప్తి చస్తుందన్నదేదీలేదు. ఆ తర్వాత మరో అసంతృప్తి! అందుకే హాయిగా మూడు పెగ్గులు బిగించి దొరికినదానితో ముప్పయ్ నిమిషాలు కుస్తీపట్టి పారేస్తే బుర్ర తేలిగ్గా వుంటుంది. నిద్రపడుతుంది. అదొక్కటే వైద్యం నాకుతెలిసినంతవరకూ అలాటి జబ్బుకి!!

యం. భాస్కర్రావు—మచిలీపట్నం

ఇందిర ఓటమితో సెంటర్లో మీ బ్రాహ్మణుల డామినేషన్ పోయిందంటాను. ఏ

(తరువాయి 13వ పేజీలో)



ఇష్టమన్నట్టుగా యింక నీయిష్టమన్నట్టుగావుందామె చూపు. ఆ మాత్రం సిగ్గూ బెట్టూ వున్నప్పుడే ఆ కౌగిలికి ఒక ప్రత్యేకత ఏర్పడుతుంది. హీరోకి షేక్‌హేండ్ యిచ్చేసి తానుగా పడగ్గదిలోకి లాక్కుపోయి మీదపడే వాళ్ళొచ్చేస్తున్న యీ రోజుల్లో వాణిశ్రీ యిప్పటికీ యింత సాంప్రదాయాన్ని పాటిస్తోందంటే అభినందనీయమే! "జీవన తీరాలు"లో కృష్ణంరాజు కడుధన్యుడు!

నిప్పు రవ్వలు

ఇంటి కంటె గుడి పదిలం : సవేరా సుఖతరం

కొప్పులన్నీ ఒక్కటైనాయి : ఒప్పుకోవాల్సిందే

హిందీలో మంజుల : శత్రుఘ్నసిన్హా కాంపెంష్

మూడు కొప్పులు ఒక కప్పు క్రింద యిమడవు అన్నది ఒక సామెత. వెనక సావిత్రి ఆడవాళ్ళ నందర్నీ చేర్చి సినిమా కంపెనీ పెట్టింది. ఒక సినిమా తీసి రెండో సినిమా లోగానే కొట్టుకు చచ్చారందరూ. సామెత నిజమైంది. ఇప్పుడు శ్రీమతి జమున ఆడతారల్నందర్నీ చేర్చుకుని నాటక ప్రదర్శనల ద్వారా ఫిలిం పరిశ్రమ లోని అన్నార్తులను ఆదుకోబోతోంది. నెలకి కనీసం ఒక ప్రదర్శన యిస్తుందట. ఇందులో తనూ మంజుల చంద్రకళ మమత సూర్యకాంతం శుభ వగైరాలంతా వుంటారట. తెలుగు సినిమా ఆర్టిస్టు అసోసియేషన్ ఆ మధ్య ఫిలిం పరిశ్రమ లోని విధి వంచితులకు సహాయపడ్డం కోసం కొన్ని లక్షలు సేకరించి ఒక ట్రస్టును ఏర్పాటు చేసింది. ఆ ట్రస్టు సాగుతున్న విధానం మీద జమున వంటి ఆర్టిస్టులు కొంత అసంతృప్తిని వెల్లడిస్తున్నారు. కనుకనే యిప్పుడు తిరిగి యీ 'ఆడవాళ్ళ ప్రయత్నం'. మూడు కొప్పులు ఒక కప్పు క్రింద యిమడవు అన్న సామెతను జమున వమ్ము చేసేలావుంది పరిస్థితి చూస్తుంటే. సవేరా హోటల్లో వున్న జమునను చూడ్డానికి కాగడా శర్మ వెళ్ళే సరికి ఆవిడ మాంచి హుషారులో వుంది మరో యిద్దరు ముగ్గురు ప్రముఖ తారలను ముందేసుకుని. ముని స్వామి హార్మోనియం కుయ్ కుయ్ లాడిస్తున్నాడు. ఆ ఆడవాళ్ళ 'కలుపుగోలు తనం' చూస్తే కాగడా శర్మకు మతిపోయింది. ఆర్టిస్టు అసోసియేషన్ యీ ఆడవాళ్ళకి రాసిన ఉత్తరాలన్నిటి మీదా నవ్వులూ కామెంట్సూ ముమ్మురంగా సాగాయి. జమునే గెలిచేలా వుంది అసోసియేషన్ మీద! అధికార పార్టీకంటె అపోజిషన్‌కే ఛాన్సు లెక్కువనిజానికి! "కొంచెం లావెక్కుతున్నావు. సన్నబడాలి" అన్నాడు శర్మ జమునను. పక్కనే వున్న చంద్రకళ బొద్దుగా ముద్దుగా తయారైంది "యింక చాలు" అనిపించుకుని! సంతోషమూ సంతృప్తీ సగంబలం అంగనలకు!

* * *

జమున చాలా కాలం తండ్రి చెప్పు చేతల్లోవుంది. తర్వాత ఆయన కారణంగా కొన్ని యిబ్బందులూ పడింది. ఆ తర్వాత భర్త రమణరావు అధీనంలోకి వెళ్ళింది. పరిశ్రమలో తనకున్న అంతస్తుతో తగు హోదాను సాధించుకుంది. పరిస్థితులు మారాయి. కొత్త పిల్లలు వచ్చేశారు. జమునకు కాస్త "వెనుక బాటు" తప్పలేదు. పరిస్థితుల్ని పునరాలోచించుకుంది. టకటకా అయిదారు చిత్రాల్ని ఆకర్షించింది. ఇంటికంటె గుడి పదిలం అన్నట్టు షూటింగులుంటే వచ్చి హోటల్ సవేరాలో వుంటోంది. సవేరా చక్కటి హోటలు. సకల సౌకర్యాలూ వున్న హోటలు. గదులు ప్రశాంతంగా వుంటాయి. జమున మద్రాసులోని యిల్లు కాళీ చేసింది గనుక అక్కడ దిగక తప్పదు. కాని అమ్మాయి అబ్బాయిల హనీమూన్‌కు కడు పసందుగా వుంటుందా హోటలు. శ్రమపడి శ్రమపడి కావాలనుకుంటే దభుక్కున దూకడానికి ఓ చక్కటి స్విమ్మింగ్‌పూల్ కూడా వుంది. ఇంట్లో కంటె హోటల్లోనే మరింత కలకల్లాడుతూ కనిపించారు తారలంతా!

* * *

సినిమానటుడు యం. జి. రామచంద్రన్ ముఖ్యమంత్రి అయారు తమిళ నాడుకు. సినిమా వాళ్ళనున్న రకరకాల కష్టాలు కాస్త గట్టెక్కినట్టే భావిస్తున్నారు పలువురు. "శృంగార నాయకుడు"గా ప్రసిద్ధి కెక్కిన యం. జి. ఆర్ హయాంలో శృంగార రసపిపాసులకు అంతగా అస్తమానూ ముప్పులేర్పడవని అనుకుంటున్నారు సంతృప్తిగా పలుచోట్ల. మద్యపాన నిషేధాన్ని కేవలం చట్టం ప్రయోగించి అదుపులో పెట్టలేము దానికి తగు ప్రోపగాండా కావాలి అన్న యం. జి. ఆర్. స్టేట్‌మెంటు పెద్ద రిలీఫ్ యిచ్చింది పరిశ్రమకు. సిగరెట్ పాకెట్స్ మీద సిగరెట్టు కాల్చడం అనారోగ్య హేతువు అని ప్రింటు చేయిస్తోంది ప్రభుత్వం. కాని కాల్చడం మానెయ్య లేదెవరూ. అలాగే ప్రొహిబిషన్ మీద కావలసినంత ప్రోపగాండా చేసుకోవచ్చు ప్రభుత్వం. ఎవరికీ అభ్యంతరం వుండదు. తాగద్దు అన్నప్పుడు కదా బాధ? కాగా యం. జి. ఆర్. హయాంలో రానున్న "శుభకర" పరిణామాలు అప్పుడే గోచరిస్తున్నాయి. లాంగ్ లివ్ యం. జి. ఆర్ అంటున్నారు "బెద్ద బెద్ద" చిన్న చిన్న నాయకీ మణులందరూ. విపరీతంగా నష్టపోయిన సోడాల వ్యాపారం హోటల్స్ వ్యాపారం కాస్త గాలి పీల్చుకుంటాయింక!

* * *

మన తార మంజుల హిందీ రంగంలోకి ప్రవేశించింది. ఒక చిత్రంలో శత్రుఘ్నసిన్హా ప్రక్కన నటిస్తోంది. అందంగా బొద్దుగా ఫెళఫెళ్ళాడుతోంది గాని పనికిరాదీ ఫీల్డుకి అన్నాడు శత్రుఘ్నసిన్హా. ఒళ్ళంతా బైటపారేసి ఎప్పుడు ఏ పరిశ్రమ లోని గొప్పవాణ్ణి ఆకర్షిద్దామా అని తిరిగే సిగ్గుబిడియాల్లేని సౌందర్యవతు లెందరో యిక్కడుండగా పాపం యీపట్టు

(తరువాయి 7వ పేజీలో)

సిసింద్రీలు

(4వ పేజీ తరువాయి)

గార్లో జాయినైపోయింది. మీ కళ్ళు మంచివి కావు. అంతటితో మాకు తగిలిన దిష్టిపోయింది. ఇక ముందు మా కార్యక్రమాలకు దిష్టి దోషం వుండదు. మీ సహృదయానికి ధన్యవాదములు.

ఇట్లు జమున

* * *

కుమారి మంజులకు,

శ్రీమతి జమునతో కలిసి మీరందరూ (ఆడతారలు) సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. అసోసియేషన్‌లో సభ్యులైన మీరు అసోసియేషన్ అనుమతి లేకుండా జమునతో వెళ్ళడం ఆ కార్యక్రమాల్లో పాల్గొనడం క్షమించరాని నేరం. కాగా వెంటనే మీ ప్రయత్నాన్నీ ప్రయాణాన్నీ విత్‌డ్రా చేసుకుని వెంటనే అసోసియేషన్ ఆఫీసుకు వచ్చేసి కూర్చొనగలరు. షూటింగ్ వుంటే వెళ్ళవచ్చును. షూటింగు లేనప్పుడు ఆఫీసులోనే కూర్చొన వలయును. గమనించగలరు.

అధ్యక్షులు
తె. సి. ఆ. అసోసియేషన్

* * *

తె. సి. ఆ. అసోసియేషన్ అధ్యక్షులకు,


రియల్లీ యిట్ యీజ్ ఎ సర్‌ప్రైజింగ్ మేటర్! వాట్ నాన్సెన్స్ యు హేవ్ రిటెన్! వాట్ డు యు థింక్ ఆఫ్ మి! నాను నీంగళ్ ఆఫీసుకుదా బానిసనా?

(తరువాయి 10వ పేజీలో)

(12వ పేజీ తరువాయి)

వుంటారు?

శుభం! వాళ్ళుండి చేసి చచ్చిందేముంది గనక—శుద్ధ అజాగళస్తనాలు!



సాధారణంగా మొదటిసారి మందులు అందివ్వదు ఏ ఆడపిల్లా. ముఖం ముందుకేవున్నా అందించేది మాత్రం వెనకలే ముందుగా ! అటునుంచి యిటు తిప్పుకున్నప్పుడు దొరికే సుఖం అటువంటిది. ఫిలిం పరిశ్రమకూ నటీనటులకూ అలవాటై పోయిన విధానమిది. ఇప్పుడీపద్ధతి సొసైటీలోకికూడా పాకింది. సొసైటీకి మరికొన్ని పాఠాలు నేర్పబోతున్నారు "ఇంద్ర ధనుస్సు"లో కృష్ణా శారద ! రానున్న సంచలన చిత్రాల్లో యిదొకటి !

మాటా-మంతీ

హీరో కావాలని వచ్చాను : సఫలం కాలేదు

హీరో అయాను : జె యీజీగా దొరకలేదు

జె రేటు పెంచాను : దారి దొరికింది గదిలోకి

అవకాశం అడిగినప్పుడు రాదు. అది వచ్చి మీదపడ్డప్పుడు ఉపయోగించుకోవడంలోనే వుంటుంది ప్రజ్ఞ. ఆ అవకాశం ఎప్పుడొస్తుంది ఎందుకొస్తుంది అన్నది మనకి తెలిసుంటే మనమే సృష్టించుకోగలం. అందుకే ఆ రహస్యాన్ని "మనిషి"కి తెలియకుండా దాస్తాడు దేవుడు.

రెండేళ్ళు తిరిగాను ఎక్కేగడపా దిగే గడపగా మద్రాసులో వేషాలకోసం. ఇంటి దగ్గిర్నుంచి రెండొందలు తెచ్చుకుని వారం రోజులు తిరిగి తిరిగి పోయే వాణ్ణి. చివరికి మా నాన్నగారన్నారు ఓ రోజున "యీ కుక్క తిరుగుడు మానేసి యింటి పట్టున వుండి పొలం చూసుకో"మని. చిరాకేసిందాయనకు నెలకి వెయ్యిరూపాయలు నా అనవసరమైన ఖర్చుకి. కాని కొడుకు హీరో అయితే బాగుండు నని ఆయనకీ వుండేది. అది అంతగా పైకి చెప్పేవారుకాదు. చివరికి ఆయనన్నట్టే జరిగింది. సినిమా పిచ్చికి ఓ గుడ్ బై కొట్టేసి పొలంమీద పడ్డాను చదివిన చదువెందుకో అర్థంకాక

ఓ రోజున హఠాత్తుగా ఓ ఉత్తరం వచ్చింది ఓ నిర్మాత నుంచి. నన్ను జ్ఞాపకం పెట్టుకున్నాడు. నా అడ్రస్ దాచుకున్నాడు. తీరా మద్రాసుకు చేరితే యాభై వేలు పెట్టుబడి పెట్టు హీరో వేషం యిస్తాను అన్నాడు. తన దగ్గర లక్ష యాభై వుందన్నాడు. మనిషి నమ్మకస్తుడే. ఇంటికెళ్ళి పెద్ద వాళ్ళతో ఆలోచించాను. భరోసా యిచ్చాను. తూరుపు పొలం తణఖాపెట్టి నాన్నగారు యాభై వేలు యిచ్చారు. అది తెచ్చి నిర్మాతకిచ్చాను. షూటింగు ప్రారంభమైంది. నా పక్కని రెండు "పడుచు" పాత్రలుంటాయి. ఒక దానికి ఓ వెంకమ్మనీ మరో దానికి మరో పుల్లమ్మనీ వేశాడు నిర్మాత. కాస్త పేరున్న తారల్ని వెయ్యలేదెందుకని అడిగాను నిర్మాతని. నీ దగ్గల్లాగే వాళ్ళ దగ్గరకూడా చెరొక పాతికా పుచ్చుకున్నాను అన్నాడు తడుముకోకుండా. నవ్వుకున్నాను ఆ నిజాయితీకి !

ఏ యిబ్బందీ లేకుండా చిత్రం పూర్తి అయింది. నేను బాగున్నానన్నారందరూ. అది కాస్త సంతృప్తి. నిర్మాత మాత్రం మిగల్లేదు. రెండు విధాలుగామా ఉపయోగపడ్డ ఆ పడుచుపిల్లల కారణంగా పాత్రలు పండక కథ కంచికినడిచి మళ్ళీ నన్నింటికి నడిపించింది.

కొన్ని రోజుల తర్వాత ఓ పెద్ద హీరో చిత్రంలో ఓ చిన్న వేషం యిచ్చారు దానికి ఉపనాయకుడి ముద్రకొట్టి. వయస్సొచ్చినప్పట్నుంచీ నాకు ఒక హీరోయినంటే బలే 'యిది'గా వుండేది. ఆ హీరోయిను పేరు జె. ఆమె నా అదృష్టవశాత్తూ యీ చిత్రంలో వుంది. నాది ఆమె సోదరుడి వేషం! పాటలన్నీ హీరోతో పాడుతుంది. దొర్లడం పొర్లడం అన్నీ హీరోవి. పని కట్టుకుని మరో నాలుగు సీన్లు తగిలించుకున్నాడు కూడా. ఆ యిద్దరి రొమేన్సూ చూసినప్పుడల్లా నాకు ఒళ్ళుమండిపోయేది. మేకప్ రూముల్లో వినేవాణ్ని ఆ యిద్దరికీ వ్యక్తిగతంగా కూడా శృంగారముందని. మరీ తలకాయ కొట్టేసినట్టయింది నాకు. "ఛీ! ఎంత మందితో యిలా పోయిందో దీని వయస్సులో" అనుకుంటూ అసహ్యాన్ని తెచ్చి పెట్టుకుంటూ నన్ను నేను సముదాయించుకునే వాణ్ని. ఆమె హీరో దగ్గరగా కూర్చుని ధగధగా మెరిసిపోతూ చలోక్తులాడుతూ నేనొక మగవాణ్ణి పక్కనున్నానన్నది కూడా కేర్ చెయ్యకుండా ఆయన సంతృప్తికోసమే అన్నట్టుగా పలుసార్లు ఎత్తుల మీద నుంచి పైట జార్చి సర్దుకుంటుంటే ఎన్నో భావాలు రగిలేవి. చిరాకూ వేసేది. యీర్ష్య కలిగేది ఆ హీరో మీద !

ఓ రోజున హీరోతో కలిసి చటుక్కున నేనూ ఓ జోక్ విసిరాను. అది కాస్త సెక్సీ జోక్. ఆమె సీరియస్‌గా చూసింది నాకేసి. హీరో వచ్చి బూతు మాట్లాడినా చక్కగా నవ్వేది, నేనన్న చిన్న జోక్‌కు అలా చూడ్డం పెద్ద అవమానం అయిపోయింది నాకు. ఇంటికైనా వెళ్ళిపోదాం కాని యీహీరో యీ హీరోయిసూ వున్న పిక్చర్లో పని చెయ్యకూడదు అనిపించింది మనస్సుకి.

ఇంతలో మరో నిర్మాత స్ట్రెయిట్ హీరోగా బుక్ చేశాడు నన్ను. అందులో కథా నాయకి జె. ఆనందం కలిగింది. ఇప్పుడు సాధించగలను కొంతయినా అనుకున్నాను. నా దురదృష్టం! ఆ చిత్రంలో ఆమెతో నాకు నాలుగు సీన్లు కూడా లేవు. ఒక్క పాటలేదు. ఒక్కసారైనా దొర్లడం గట్టిగా వాటేసుకోవడం ఏమీ లేవు. నేను హీరోని !

ఆ కథలో నేను ఆ పిల్లని ప్రేమిస్తాను. నేను ప్రేమించిన సంగతి తెలియకుండా మా నాన్న రెండో పెళ్ళి చేసేసుకుంటాడు. అక్కణ్ణుంచి నాకు అమ్మ అయి కూర్చుంది. తక్కిన కథంతా అమ్మా నాన్నల మధ్య నడుస్తుంది. దురదృష్టానికి యింతకంటె ఏం కావాలి ? !

నిశ్చలంగా నీరసంగా స్తబ్దుగా వుండే వాణ్ణి. ఎందుకలా వున్నారు అన్నట్టుగా అడిగేది ఆమె. ఇప్పుడామెలో కాస్త అదో రకం స్థానం దొరికింది నాకు. తల్లి వేషం వేస్తున్నా ఆ సుతిమెత్తని పెద్ద పెద్ద ఎత్తుల్లోకి చూసేవాణ్ని. విశాలమైన వీపు చూసి మురిసిపోయేవాణ్ని వెనక్కితిరిగినప్పుడు. కూర్చున్న పోజుల్లో చీర కుచ్చిళ్ళు రెండూ కాళ్ళమధ్య కాళీలో సర్దుకున్నప్పుడు ఒళ్ళంతా అదోలా గగుర్పొడిచేది. రాత్రికి మూడు నాలుగు వేలు పుచ్చుకుంటుందని కూడా వినేవాణ్ని. పోనీ అలాగే బేరం ఆడదామనుకుంటే అల్లరి చేసిందా కెరియరే పోతుందన్న భయం వేసేది. ఆమె నవ్వినప్పుడు అమాంతం మీద పడి చెక్కిళ్ళు రాసి రాసి నలిపేద్దామనిపించేది !

అదృష్టం ముందుకు తోసింది. అనుకోకుండా పది పిక్చర్ల హీరోని అయి కూర్చున్నాను. అందులో ఆ ఏడు అయిదు హిట్టయాయి. నా రేటు "రెండు"కి పెరిగింది. జె రేటు అక్కడే ఆ యాభై దగ్గరే వుంది. ఏ హీరోయిన్ను వెయ్యాలో ఎవర్ని వెయ్యకూడదో అన్నీ నేనే నిర్ణయించేవాణ్ణి. యిద్దరు ముగ్గురు హీరోయిన్లు యింటికి ఆహ్వానించే వారే.

డిన్నర్లూ పార్టీలూ పడగ్గది చూపించడాలూ నేను మంచంమీద కూర్చున్నాక తలుపు గడియ వేసి రావడాలూ నేను మీదకు లాక్కోవడం అన్నీ జరిగేవి. "మీరు" అన్న సంబోధనా విధానం మార్చి "నువ్వు" అనడం నేర్చుకున్నాను. కాని జీవితంలో ఆశించింది యిప్పటికీ తీరని జె. ఆమె మా అందరికీ పతివ్రత! లోకంలో ఎన్నెన్నో కథలు ! ఆ కథలు నిజమౌకాదా—నాకేడౌట్ !

ఒక చిత్రంలో ఆమెను పెట్టమని రికమెండ్ చేశాను నిర్మాతకు. ఆమెకు ఫోన్ చేసి 75 వేలు అడగమన్నాను నిర్మాత ఆలోచించాడు. వచ్చినా

(తరువాయి 10వ పేజీలో)



దూరంగా జరగడం దగ్గరకు చేరడానికే. నిలువు నిలువునా తపన దహించుకుపోతున్న పోజు అందరూ యివ్వలేరు. అది కొందరికే సాధ్యం. ఎంత తొందరగా లాక్కుంటాడా అన్న ఆదుర్దాతోపాటు యీ మాత్రం ఒద్దికా సిగ్గూ కూడా ముఖ్యం ఆడదన్న దానికి. సెక్సన్నది శారదలో వుందా చీరకు కూడా అబ్బిందా అన్నదే అర్థంకావడం లేదిక్కడ. "ఇంద్రధనుస్సు"లో ఒక యింద్రధనుస్సిది!

సభలు సమావేశాలు

శోభన్‌బాబు చురక : కోమట్లగోల

ఎవార్డ్సుఫంక్షన్‌లో రసవద్ఘట్టాలు

ఉత్తమ చిత్రాలకూ వాటి నటీ నటులకూ సాంకేతికులకూ గుంటూరుకు చెందిన ఫిలిం కల్చరల్ అసోసియేషన్ వారు ఎవార్డుల ప్రధానం చేశారు యిటీవల. ఎక్కడైనా పువ్వుల దండ కనిపిస్తేనే గెలెక్కి పరుగెత్తే మన సినిమావాళ్ళు ఎవార్డులూ ప్రశంసలూ కాకా బాకాలూ అంటే పరుగెత్తకుండా వూరుకోగలరా? ఎవార్డు యిచ్చి దండలు వేసిన వాళ్ళు అయిదు నిమిషాలుపోగిడితే, మైకు పట్టుకుని మరో ముప్పయ్ నిమిషాలైనా వూగి తూగి కొద్దో గొప్పో స్వకుచమర్దనం చేసుకోవడం అలవాటు తారలకు. ఇలాగే జరిగాయి జరగవలసినవన్నీ గుంటూరు సభలో. ఆ సభకు పలువురు తారలతో బాటు "ఉత్తమ నటుడు" శోభన్‌బాబు కూడా వెళ్ళారు. శోభన్‌బాబు ప్రసంగం సంచలనానికి కారణమైంది.

గుంటూరుకు ఒక ప్రత్యేకత ఏర్పడింది ఈమధ్య. అక్కడ నాలుగైదు అసోసియేషన్స్ వున్నాయి హీరోల అభిమాన సంఘాలు కాక. ఆ నాలుగైదు సంఘాలూ తారల్ని ఏదో రూపంగా తీసుకుపోయి సన్మానించడంలో పోటీ పడుతూ వుంటాయి. ఒకరు ఒక రోజున శోభన్ బాబునూ తదితరుల్నీ పిల్చి దండలు వేసి చంకలు గుద్దుకుంటే అదే రోజున మరో అసోసియేషన్ మరి కొందరు తారల్ని పిల్చి మరిన్ని దండలు వేసి భుజాలు చరుచుకుంటుంది. ఒకళ్ళు జయసుధను తెస్తున్నారని తెలియగానే మరొకరు జయప్రదను పట్టుకుపోతారు. ఇది వారి వారికి ఆనందం. గుంటూరులో గ్లోరీ! సినిమా వాళ్ళని శాసించగల శక్తి మన కుర్రాళ్ళకేర్పడిపోయిందన్న సంతృప్తి మిగిలిపోతుంది అక్కడి పెద్దలకు. తద్వారా ఒక రకం పాపులారిటీ. యీ పాపులారిటీ కోసం మరిన్ని పోటీలు. దానా ధీనా తారలకు మరిన్ని దండలు! మరిన్ని పొగడ్తలు! చాలవనుకుంటే తమకు తామే మరి కొన్ని పిసుక్కుంటారు!

ఇలాటి వాతావరణంలో__

గుంటూరు కల్చరల్ అసోసియేషన్ ఎవార్డ్సు సభ జరిగింది. యీ సభకుపోటీగా —లో అసోసియేషన్ యేదో ఆ రోజున రంగనాధ్‌నూ దీపనూ పిల్చింది. రంగనాథ్ కొత్తగా వచ్చాడు ఫీల్డుకి. దండలంటే అతడికి మాత్రం యిష్టం వుండవా? మద్రాసులోఫీల్డు డల్‌గావుంది షూటింగులు తక్కువ. కాళీ ఎక్కువ అయింది. గోళ్ళు గిల్లుకుంటూ మద్రాసులో కూర్చునేకంటె తీరుబడి వున్నప్పుడు అలా అలా పోయి నాలుగు దండలు వేయించుకుని వస్తే ఏం పోయింది గనుక!

దీప ఎగ్గొట్టడంతో రంగనాథ్ ఒక్కడే పోక తప్పలేదట ప్రత్యర్థుల సభకు. ఆ సభ తర్వాత రంగనాథ్ యీ ఎవార్డుల సభకు వచ్చాడట. యీ పోటీసభలూ పోటీ సత్కారాలూ శోభన్‌బాబులో కొత్త ఆలోచనలు రగిలించాయి. ఇవన్నీ పైకి చెప్పకుండా గుంటూరు కుర్రాళ్ళ మెదడుకి కొస్త మేతవేసి చక్కా వచ్చారు. సాధారణంగా యీ సంఘాల కుర్రాళ్ళు చాలా మంది వైశ్య కులానికి చెందిన వాళ్ళట. కాగా "పొద్దున్నుంచి సాయంత్రం దాకా గల్లా పెట్టి దగ్గర కూర్చుని ఉప్పూ చింతపండూ అమ్ముకుని సాయంత్రానికి కాసిని డబ్బులు జేబులో పోసుకుని తక్కిన డబ్బంతా పెద్ద వాళ్ళ కందించి కొన్ని కొన్ని మంచి పనులు చేస్తున్నారు యీ కోమట్ల కుర్రాళ్ళు" అన్నాడట చలోక్తిగా. ఆ మాత్రం చలోక్తి కూడా వినబడకపోతే అసలు ఆ సభకు ఓ ప్రాశస్త్యమేవుండదు. సంచలనం లేనిదే జరిగిన సభకు పేరు రాదు. పాపులారిటీ రాదు. రంగనాథ్‌ను సత్కరించిన సంఘానికి గాని ఆ పూల దండలకు గాని ఏం పేరు వచ్చింది గనుక! అక్కడ రంగనాథ్ కూడా ఏదయినా ఏ కులం గురించైనా ఛలోక్తి విసిరి వుంటే దానికీ పేరూ పాపులారిటీ వచ్చి వుండేవి. రంగనాథ్‌కి పాపులారిటీ తెచ్చుకోవడం న్యూస్ వేల్యూను అర్థం చేసుకోవడం రెండూ తెలియవు!

వచ్చిన సదవకాశాన్ని శోభన్‌బాబు సద్వినియోగం చేసుకున్నాడు! శోభన్ బాబుకు దండలువేసిన కోమట్ల కుర్రాళ్ళకు కోపం వచ్చిందో లేదో తెలియడంలేదు గాని ఆయన "కోమట్ల కుర్రాళ్ళ" నైజాన్ని వివరించగానే ప్రత్యర్థి సంఘాల కుర్రాళ్ళకి పొడుచు కొచ్చిందట! అంతే! శోభన్ బాబును ఖండిస్తూ "గుంటూరు వైశ్య యువజన మండలి" ఒక ప్రకటన జారీచేసింది. మరి కొందరు కుర్రాళ్ళు పత్రికలకు తెగ రాశారు ఉత్తరాలు "శోభన్‌బాబు దుందుడుకు ప్రసంగా"న్ని గురించి తూర్పారబడుతూ!

కోమట్ల కుర్రాళ్ళు చెడ్డపనులు చేస్తారని శోభన్‌బాబు చెప్పలేదు. శోభన్‌బాబునూ తదితర తారల్నీ సత్కరించిన గుంటూరు ఫిలిం కల్చరల్ అసోసియేషన్‌వారు శోభన్ బాబు "దుర్మదాన్నీ" "అవాంఛనీయ వ్యక్తిత్వాన్నీ" ఖండించలేదు. ఈ ఖండించినవి బయటి వ్యవస్థలు. శోభన్‌బాబు "అహంకారాన్నీ" "కులాల ఏవగింపు"నూ ఫిలిం కల్చరల్ అసోసియేషన్ కూడా సంఘటితంగా ఖండించి వుంటే ఆ ఖండనకు ఒక విలువ ఏర్పడుతుంది. రాగా పోగా యీ ఖండన మండనలు ప్రతి రోజూ ఏదో వైపు నుంచి వినబడకపోతే శోభన్‌కు న్యూస్ వేల్యూ వుండదు. యీ ఖండన మండలనకు శోభన్‌బాబు నవ్వుకున్నాడు. మద్రాసు వచ్చిన తర్వాత కాగడా శర్మ ఫోన్ చేసి "ఏమిటీ దురాగతం!" అని ఛలోక్తిగా అడిగితే నవ్వుతూనే సమాధాన మిచ్చారు ఆ కోమట్ల కుర్రాళ్ళు చాలా మంచివాళ్ళనీ కల్చరున్న వాళ్ళనీ డబ్బు ఖర్చుపెట్టడంలో లోభత్వం చూపించరనీ కడుచక్కగా సభను నిర్వహించారనీ! మరి ఏమిటీ గోలంతా అని ప్రశ్నిస్తే అది "యీ అసోసియేషన్ అంటే కిట్టని మరో అసోసియేషన్ వాళ్ళెవరో లేవదీసిన దుమారమని" తన అనుమానంగా పగల ఒడ్డారు మరోసారి! కాగడాశర్మ నవ్వాడు. మరి యీ కోమట్ల కుర్రాళ్ళ ఖండన ప్రకటనలకు మీ జవాబేమిటని ప్రశ్నిస్తే "చెప్పానుగా చాలామంచి వాళ్ళనీ కల్చరున్న వాళ్ళనీ!" అన్నాడు! ఈ విషయంలో ఆయన ఆయాసంఘాలకూ తమకు సన్మానాలు జరిపిన అసోసియేషన్‌కూ కూడా లేఖలు వ్రాస్తున్నా నన్నారు. కాగా, వెంటనే సర్దుబాటైపోతుంది వ్యవహారం! మనకు తెలియనిదేముంది!

* * *

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor : K. Kameswara Sarma, Phone : 442036. Publisher : DOCTOR Phone : 441316.

KAGADA 1-7-77 16 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Rs. 1

కాగడా

బీదర్‌కు తెలుగుతార పరుగు:సంజయ్‌కోసం
నిర్మాత గైరుహాజరు:ప్రముఖతారలక్ష్మి భ
రానున్న మంచి చిత్రాలు:కాగడా సమీక్షలు
నిష్ఠురవ్వాలు:సిసింద్రీలు:తాజా వార్తలు



అతడు కృష్ణ. సత్యనారాయణ కాదు. ఏ దెబ్బనుంచి కాపాడబోతున్నాడో ఏ దెబ్బ తగులుతుందని ఆమె కంగారుపడుతోందో అర్థంకావడంలేదిక్కడ. మొత్తం: యీ దృశ్యంలో ఏది చూపించాలన్నది దర్శకుడి ధ్యేయమో అది ఖచ్చితంగా నెరవేరింది. కొందరాడపిల్లలకే వుంటుంది ఆ 'వెనుక' పుష్టి. ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ 'ఇంద్ర ధనుస్సు'లో చూడచ్చు శారదకు చెందిన యీ అనంతసాగరంలాటి బేక్ సెక్సు. ప్రేక్షకులకు మతిచలించే మధురమైన కానుక కావచ్చు యీ ఇంద్ర ధనుస